జూన్ - 2024

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | దేవున్ని పరిశీలనగా... | 02 |
| జప్పుత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 06 |
| వావ్..వాటే బ్యూటీ | కె.ఇ. రాజేంద్ర | 08 |
| ఆయన రెక్కల క్రింద | డా॥ సుష్మ, నెల్లూరు | 09 |
| మధ్యకాలము | హన్నాకృప డెస్క్ | 10 |
| నీ సృష్టికర్త | హన్నాకృప డెస్క్ | 11 |
| నా రక్షకుడు | సాక్ష్యము | 13 |
| క్రొత్తకోణాలు | అద్దంకి జాన్‌వెస్లీ | 15 |
| కృపాదానం | కొడవటికంటి | 18 |
| ఎలీసబెతు | స్త్రీల కొరకు | 20 |
| ఆజ్ఞలు | చిన్నపిల్లల పేజి | 22 |
| బైబిల్ క్విజ్-06 | | 24 |



సంపాదకులు :

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**

B.A.,B.L.,



**చందా వివరాలు :**

**సంవత్సర చందా రూ. 350/-**

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



**చిరునామా :**

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726





| | |
|---|---|
| సీరియల్ నంబరు | |


**బ్యాంకు అకౌంటు వివరాలు :**

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

**సంపాదకీయం....** 

# దేవున్ని పరిశీలనగా తెలుసుకోవాలి

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు!

అనేకమందికి ఈ లోక సంబంధమైన అనేక విషయాలు గర్వకారణమవుతుంటాయి. జ్ఞానము కలిగిన వాళ్ళు తమ జ్ఞానాన్నిబట్టి, ఐశ్వర్యవంతులు తమ ఐశ్వర్యాన్నిబట్టి, బలము గలిగినవాళ్ళు తమ బలాన్నిబట్టి గర్విస్తుంటారు. ఇలాంటి వాళ్ళంతా దేవున్ని ఎరుగని వాళ్ళు. ఎందుకంటే దేవున్ని ఎరిగిన వాళ్ళు వాళ్ళకున్న జ్ఞానముకాని, ఐశ్వర్యముకాని, బలముకాని దేవున్నిబట్టి వచ్చినవే అని గ్రహించి వారికున్న వాటినిబట్టి గర్వించరు. పుట్టుకతోనే అనారోగ్యం తోనో, మతిస్థిమితం లేనివారుగానో, అంగవైకల్యముతోనో పుట్టేవాళ్ళు ఉంటారు. 'మానవునకు నోరిచ్చిన వాడు ఎవడు? మూగవానినేగాని చెవిటివానినేగాని దృష్టిగలవానినేగాని గ్రుడ్డివానినే గాని పుట్టించిన వాడెవడు? యెహోవానైన నేనేగదా' (నిర్గమ. 4:11). ఈ వాక్య ప్రకారం చూస్తే దేవుడు మనల్ని పరిపూర్ణ ఆరోగ్యంతో, తెలివితేటలతో పుట్టించడం వలన మనం జ్ఞానాన్ని, ఐశ్వర్యాన్ని, బలాన్ని సంపాదించుకోగలుగుతున్నాము. మన బలముతో, తెలివితేటలతో సంపాదించుకున్నవి ఏవీ మనల్ని కాపాడలేవు. దేవుడు మనల్ని మతిస్థిమితం లేనివారిగా పుట్టించి వుంటే ఇవన్నీ సంపాదించుకోలేము కదా! అందుకు మనం దేవునికి కృతజ్ఞత కలిగి ఉండాలి. అయితే మనిషి దేవునికి కృతజ్ఞత కలిగి ఉండకపోగా, అసలు దేవుడే లేడనే స్థితికి ఎదిగాడు. మనిషి తనకు తానుగా స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం, ఎవరి సహాయం లేకుండా తాను చేయాలనుకున్న పనిని చేసుకోగలగటం వలన, తన శక్తిసామర్థ్యాలను నమ్ముకోవడం వలన దేవుడు ఉన్నాడన్న విషయం గ్రహించడం లేదు. దేవుని గురించి తెలుసుకోవడం కోసం, దేవున్ని వెదకటం కోసం దేవుడు మనిషికి తెలివితేటలు ఇస్తే ఆ తెలివితేటలను మనిషి తన స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకొని దేవుడు లేడు అని అనుకుంటున్నాడు. దేవుడే లేడనే మనిషి, ఇంక దేవుని గురించి పరిశీలనగా తెలుసుకొనే ప్రసక్తే ఉండదు. కనీసం దేవుని గురించి ఆలోచించలేనప్పుడు, దేవుడు అనుగ్రహించిన ఆరోగ్యాన్ని, తెలివితేటలను ఆధారము చేసికొని మనం సంపాదించుకున్న వాటినిబట్టి గర్విస్తే దేవుని కోపానికి గురికావాల్సి వస్తుంది. మనం బైబిల్లో చూచినట్లయితే నెబుకద్నెజరు అను రాజు తన రాజ్యాన్ని, ఘనతను చూచి ఈ వైభవమంతా తన స్వశక్తితో వచ్చిందని గర్విస్తాడు. అప్పుడు దేవుడు ఆ రాజుని శిక్షిస్తాడు (దానియేలు 4:30-35). కాబట్టి మనుష్యులు తమ బలాన్నిబట్టి, తెలివినిబట్టి దేనిని సంపాదించుకోలేరు. వారికున్న ఏ ఆధిక్యతయైనా అది దేవున్నిబట్టి వచ్చిందని గ్రహించాలి. మనకు ఏదైనా గర్వకారణం కావాలంటే అది దేవుడు మనకు ఎంత వరకు తెలుసునన్నదాన్నిబట్టే గర్వించాలి. దేవున్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. నిరంతరం దేవున్ని గురించి ఆలోచిస్తే తప్ప దేవున్ని గురించి మనం తెలుసుకోలేము. మన జీవితకాలమంతా కూడా దేవుని గురించి ఎంత లోతుగా పరిశీలించి తెలుసుకున్నా అది చాలా తక్కువగానే ఉంటుంది. అలాంటప్పుడు ఈ లోకానుసారమైన జ్ఞానము, తెలివి, సంపద, బలమునుబట్టి గర్వించటం అవివేకం. కాబట్టి దేవున్ని పరిశీలనగా తెలుసుకోవడం ద్వారా అతిశయించుదాం.

***-ఎడిటర్, కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర***

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 10957294340**

సీరియల్

25

# జప్నత్పనేహు

**(యోసేపు జీవిత చరిత్ర)**

**– కొడవటికంటి**

"అవును, పోతీఫరు భార్య మీ మీద తన భర్తకి ఫిర్యాదు చేసింది" అని అనింది. తలమీద పెద్ద సుత్తితో మోదినట్లుగా ఆసెనతు వైపు చూసాడు. "అవును" అంది. "మీరు ఆమెను ఎగతాళి చేయటానికి ఆమె యొద్దకు వెళ్ళారని, అప్పుడు ఆమె బిగ్గరగా కేకవేస్తే, మీరు మీ వస్త్రము అక్కడ విడిచి పారిపోయారని చెప్పింది" అంది ఆసెనతు. యోసేపు కళ్ళలో వెతుకుతున్నట్లుగా చెప్పింది.

"అవును, నా వస్త్రము అక్కడ విడిచి పెట్టాను" అని గొణుక్కున్నాడు ఆలోచిస్తున్నట్లుగా.

ఆసెనతు అదిరిపడి "ఏమిటి? మీరు మీ వస్త్రము అక్కడ విడిచి పారిపోయారా?" అని అడిగింది.

ఆమె తన కళ్ళలోకి అలా చూడటం ఇష్టంలేక తల ప్రక్కకు త్రిప్పుకున్నాడు యోసేపు.

"ఇటు చూడండి.! నా కళ్ళలోకి చూడండి. ఇది నిజమా?" అడిగింది ఆవేశంగా.

"అలా జరిగిందని నువ్వెందుకు నమ్మవు?" అని అన్నాడు.

"దానికి కారణం కావాలా? మీరు మా ఇంటికి వచ్చిన మొదటి రోజున నేను పొరపాటున మిమ్మల్ని ఆమె పెనిమిటి అని అనుకుంటే, ఆమె మనసులో సంతోషించింది. ఆ రోజునే నాకు అనిపించింది. ఆమె ఆ రకంగా మిమ్మల్ని ఆకర్షిస్తుందని. అసలు మా ఇంటికి రావటానికి కారణం ఏమీ లేదు. కేవలం మీ సన్నిధి కోసమే. మిమ్మల్ని మొదట చూసినప్పటి నుండి మీ గురించి చాలా తెలుసుకున్నాను. ఏ కోణంలో చూసినా ఇప్పటి ఈ పరిస్థితికి మీ బాధ్యత ఏమీ లేదని నా హృదయం చెప్తుంది" అని అంది ఆసెనతు.

యోసేపుకు భయం వేసింది. ఆ రకంగా ఏ నాటికి జరగకూడదు. నేనేమైనా పర్వాలేదు. ఆమె పతివ్రత. బానిసను, విదేశీయుడను, నేనే నమ్మకద్రోహిని. ఈ నిర్ణయం మారదు. పైగా తను పోతీఫరుని, అతని భార్యను కూడా ఎన్నటికి ప్రేమిస్తాడు. గౌరవిస్తాడు. యోసేపు లేచి నిలుచున్నాడు.

"ఎక్కడికి?" అడిగింది ఆసెనతు ఆత్రంగా.

"నా యజమానుని దగ్గరకి" అన్నాడు ముక్తసరిగా!

"నీ యజమానుడు పోతీఫరు కాదు. ఇక్కడ ఈ దేశంలో అందరికి యజమానుడు ఒక్కడే ఫరో. ఆయన దగ్గరకే వెళ్ళండి. ఎప్పటికైనా ఆయనే న్యాయాధిపతి. ఈ రోజున మీరు ఆయనను చూడలేరు. కాని ఒకరోజు చూస్తారు. అప్పటి వరకు మీకు ఎవరూ యజమాని కారు. కోపంలో మనిషి ఆలోచనను, న్యాయాన్ని పాటించడు. కాని కోపం అనేది చాలా తాత్కాలికం. ఇప్పటి పోతీఫరుకి నిన్నటి పోతీఫరుకు బేధం ఉంది. అయితే రేపటి పోతీఫరు, నిన్నటి పోతీఫరు అవుతాడు. అప్పటిదాకా మీరు అక్షాపు దగ్గర ఉండండి" అని అంది ప్రాధేయపడుతున్నట్లు.

"ఆసెనతు... నీకు నా గురించి చాలా తెలుసు. అక్షాపు నీకు తెలుసు. పోతీఫరు తెలుసు. నా యజమానురాలు తెలుసు. నీకు నేనేమి చెప్పనవసరం లేదు. నాకంటే నువ్వు చాలా ఎదిగి వున్నావు. అక్షాపు దగ్గరకెళ్తాను" అని లేచాడు.

ఆమె ఏదో చెప్పబోయి ఆగిపోయింది.

అక్షాపు దగ్గరకు వెళ్ళాలంటే మరలా పట్టణంలోనికి వెళ్ళనవసరం లేదు. ఈ నది వెంబడి వెళ్తే సరి అనుకుంటూ నడిచాడు. దూరంగా పిరమిడ్ వెనక్కి కృంగిపోతున్న సూర్యునివలె ఆసెనత్ హృదయం యోసేపు విషయమై కృంగిపోయింది.

ఈ వెలుతురు మాయమైపోతుంది. తన ప్రతి అడుగు చీకటిని ఆహ్వానిస్తుంది. తను ఇప్పుడు నడవకుండా ఆగిపోయినా సూర్యుడు కృంగటం ఆగదు. ఆ పిరమిడ్ నీడ ఈ మెంఫిస్ పట్టణాన్ని ఆక్రమించక తప్పదు. గోషెను మీద నుండి నైలునది మీద పడమటి వైపుకు పారిపోయినా,

సూర్యుడు ప్రకాశించక మానడు.

"యోసే!" అంటూ భుజంపట్టుకున్న చెయ్యి చాలా బలమైనది. ఇంకెవరు? అక్షాపు.

"అక్షాపూ... నీ దగ్గరకే వస్తున్నాను" అన్నాడు.

"నీ కొరకు మధ్యాహ్నం నుండి తిరుగుతున్నాను. మంచిదే! నా కంటిలోనే పడ్డావు. పద లోపలికి" అని తీసుకొని వెళ్ళాడు. లోపలికి అంటే చాలా లోపలికి తీసికొని వెళ్ళాడు. ఇంటి వెనుక నుండి వేరే ఇంటిలోనికి తీసికొని వెళ్ళాడు. అది అక్షాపు కార్యనిర్వాహణ శాల.

"అక్షాపూ!" అని అతని చెయ్యి పటుకున్నాడు. "నాకిచ్చిన వాగ్దానం? అన్నాడు భయంగా.

"ఇతరుల విషయాలలో భయపడతావు. నీ విషయం భయంలేదా? నా వాగ్దానం నేనెప్పుడు మరచిపోను. నీ యజమానురాలి గౌరవం ఏ మాత్రం తగ్గలేదు. కానీ పోతీఫరు యొక్క విచక్షణా శక్తిని నువ్వు తక్కువగా అంచనా వేశావు. నువ్వు తప్పు చేశావని నీ నోటితో ఒప్పుకున్నా, ఆయన ఆలోచన సరళి సక్రమంగా పని చేస్తుంది. తన భార్య చెప్పిన మాటలకి చలించి కోపించినా సాయంకాలం నన్ను పిలిపించి చాలా బాధపడ్డాడు. నీ విషయం ఆయన సరిగా అర్థం చేసుకున్నాడు. రూపంలేని నీ దేవుడు నిన్ను ఆశీర్వదించి, నీవున్న ఏ ప్రదేశమైనా ఆశీర్వాదంతో ఉంచు తాడని ఇప్పుడు కూడ నమ్ముతున్నాడు. అయితే ఈ విషయంలో తన భార్యను సమర్ధించక పోయినా, నీ మీద మోపబడిన నేరం నేరుగా పోతీఫరు యొద్దకు వెళ్ళినందు వలన నీవు అపరాధిగా తీర్మానించబడ్డావు. కనుక నిన్ను రాజఖైదీలు ఉంచబడు చెరసాలలో వేయమని ఆజ్ఞాపించాడు.

రేపు ఉదయాన్నే నిన్ను అక్కడికి తీసికొని వెళ్తాను. నువ్వు ఇంతకుముందు నీ దేవుని గురించి చెప్పిన విషయాలు ఆలోచిస్తే, నీవు నీ యజమానురాలి యోచనలో పడిపోకూడ దని నిశ్చయించుకొనినందున నీ దేవుడు ఆమె హస్తము ఎక్కడైతే నీ మీద పడదో ఆ ప్రదేశమైన రాజఖైదీల చెరసాలకు నిన్ను చేర్చాడు. ఇది నీ దేవుని ఏర్పాటేనేమో! అక్కడ కూడా నీ దేవుడు నిన్ను ఆశీర్వదించగలడు" అని చెప్పాడు.

యోసేపు ఆశ్చర్యపోయాడు. అక్షాపుకు తన బేతేలు దేవుని గురించి కొంచెమే చెప్పాడు. కానీ అక్షాపు ఇంత ఎక్కడ తెలుసుకున్నాడు? దేవుడు మనిషి రూపాన్ని, వేషాన్ని బట్టి కాక దేవుని యెదుట దీనమనస్సు కలవారికి తనకు తానుగా ప్రత్యక్ష పరచుకుంటాడు కాబోలు అనుకున్నాడు.

"నాది ఒక మనవి? ఈ రాత్రే నన్ను ఆ చెరసాలలో చేర్చు" అన్నాడు యోసేపు.

"అదెలా! భోంచెయ్యి" అన్నాడు అక్షాపు.

"కాదు. ముందు నా మనవి విను. దేవుడు నీ ద్వారా మాట్లాడాడు. నిజంగా నన్ను పాపం తాకని ప్రాంతానికి దేవుడు చేర్చాలని ఈ పరిస్థితి ఏర్పడినది. ఇందువలన నాకొచ్చిన అవమానం నేను సహిస్తాను. దేవుడు నా కొరకు ఏర్పరచిన స్థలం చెరసాల అయితే, అక్కడికి నన్ను చేర్చటానికి ఆలస్యం చెయ్యొద్దు" అన్నాడు. ఆ చెరసాలలో నా దేవుడు నాతో వుంటే ఫరో ఇంటిలో వుండటంకన్నా గొప్ప భాగ్యం కదా!" అన్నాడు యోసేపు.

అక్షాపు ఆలోచిస్తూ "పోతీఫరు నాతో మాట్లాడినప్పుడు నిన్ను ఎక్కడవున్నా పట్టుకొని నన్నే స్వయంగా రాజఖైదీల చెరసాలలో వేయించమన్నాడు. ఎందుకో తెలుసా? నిన్ను గురించి జాగ్రత్త కోసం. నీ భద్రత నన్ను స్వయంగా చూడమన్నాడు. అదీకాక ఆ చెరసాల పోతీఫరు ఆధీనంలో ఉంది" అని చెప్పాడు అక్షాపు. యోసేపు "అయితే పద!" అని బయలుదేరాడు.

"చెరసాల నది అవతల ఉంది. ఈ రాత్రి వేళలో నది దాటటం అపాయమే. ఎందుకంటే నైలునది మొసళ్ళకు నిలయం. మొసళ్ళు ఐగుప్తీయులకు ఆరాధ్యము. సెబెక్ దేవుడు అని పూజిస్తారు. పూర్వం దేవుని కుమారుని తల తెగిపోతే, వాని తండ్రి మొసలి తలతెచ్చి అతికించాడట. అందుకని మొసళ్ళను సెబెక్ అని పూజిస్తారు. వాటికి సమా ధులు కూడా ఉన్నాయి. అబూగూర్దన్ అనే కొంగజాతి పక్షుల ఆకారాలను మానవుని ఆత్మాకారంగా భావించి పూజిస్తారు. వీటిలో అనేక తెగల కొంగలు ఉన్నాయి. ఇవి పొలాల్లో వాలుతూ వుంటే రైతులు ఆశీర్వాదంగా భావిస్తారు. వీటిని

హూరస్ అనే పేరుతో పూజిస్తారు. అంతేకాక దీనిని తోత్ అనే దేవునికి ఇష్టపక్షిగా భావిస్తారు. ఈ తోత్ దేవుడు తూనిక, కొలతలు, కాలమానాల దేవుడు. ఇబిస్ అనే పక్షుల సముదాయములు చనిపోయినప్పుడు పక్షి మమ్మీలుగా చేశారు. వేలకొలది సమాధులలో ఉన్నవి" అని చెప్పాడు అక్షాపు.

"ఇంకా ఈ దేశం పూజించనిది ఏమిటి?" అడిగాడు యోసేపు. "ముఖ్యంగా ఎద్దును బహు పవిత్రంగా చూస్తారు. హెల్లియోపోలీస్ దగ్గర ఉన్న సూర్య దేవాలయం దగ్గర ఎద్దు సమాధులు ఉన్నవి. ప్రతి దేవాలయమునకు ఒక ఎద్దు సమాధి ఉంటుంది. దేవాలయపు గిత్త చనిపోతే సుగంధ ద్రవ్యాలతో సిద్ధపరచి సమాధులలో ఉంచుతారు".

అక్షాపు ఈ సంగతులు చెపుతూ, చెరసాల వద్దకు చేరారు. చెరసాల ముఖద్వారం చాలా విశాలంగా ఉంది. కాని ప్రవేశ ద్వారం వద్దకు వచ్చేటప్పటికి చాలా ఇరుకుగా ఉంది. ఒక్క మనిషి మాత్రమే ప్రవేశించటానికి వీలున్నది. వాహనములు రావాలంటే ద్వారం మొత్తం తెరువవలసి ఉంటుంది. మధ్యగదిలో ప్రవేశించిన తర్వాత నేలలోనికి మెట్లు ఉన్నాయి. వాటి మీదుగా క్రిందకు దిగితే విశాలమైన గదిలో అనేకమంది సైనికులు విశ్రాంతి తీసుకుంటున్నారు. అక్షాపును చూసి, అందరు లేచి నిలుచున్నారు. రాత్రి కాపలా అధికారి అక్షాపు దగ్గరకు గౌరవంగా వచ్చి నిలబడితే యోసేపును చూపిస్తూ, "వీరికి, ఉన్నవాటిలో మంచిగది చూపించు" అన్నాడు. యోసేపును చూసినవారు, అక్షాపు మాటల ధోరణి విన్నవారు, సందేహంగా చూచారు. మంచి మర్యాదలతో చెరసాలలో బంధించబడటానికి తీసుకొని వచ్చిన ఖైదీ వారికి అర్థం కాలేదు.

భూమి లోపలి గదులలోకి ప్రవేశించినప్పుడు యోసేపుకు కడుపులో త్రిప్పి నట్లయింది. నూనె కాలిన వాసన, గబ్బిలాల వాసన సూర్యుని ఎన్నడూ చూడని, చూడలేని ప్రదేశం. బహు దుఃఖం వచ్చింది. చెరసాలంటే భూమి లోపల ఉంటుందని ఎన్నడూ ఊహించలేదు. చెరసాల గదుల్లో కొన్నింటిలో ఇద్దరు, కొన్నిటిలో ముగ్గురు, కొన్ని గదులు ఇరుకుగాను ఒక్క ఖైదీ మాత్రం కలిగి ఉన్నవి. యోసేపును ఉంచిన గది మిగిలిన గదులకంటే పర్వాలేదు అనిపించింది. లోపల అడుగు పెడుతుంటే, 'జీవితంలో ఈ అనుభవం కూడా కోరుకున్నాగానీ రాదు. ఎవరికైనా అనుకోకుండానే వస్తుంది. వచ్చినప్పుడు తల వంచటమే మంచిపని' అనుకున్నాడు. ఈ జీవితంలో మనిషికి అల వాటైన అన్ని ప్రదేశాలలోనూ ఆనందం లభిస్తుంది. క్రొత్త ప్రదేశం రాజమందిరంలో అయినా మొదట్లో బిడియంగానే ఉంటుంది. అక్షాపును చూసి, ఇంక వెళ్ళమన్నాడు. అక్షాపుకు ఏదో చెయ్యాలని, యోసేపును ఇంకా సుఖమైన చోట ఉంచాలని అనిపించింది. కానీ తానెలా చేయగలడు? ఇప్పటికీ ఆ దేవుని దయవలన కొంతవరకు మేలు జరిగింది. "వెళ్తున్నాను యోసేపు, మళ్ళీ వీలుచూచుకొని వస్తాను" అన్నాడు.

"ఒక్క మాట" అన్నాడు యోసేపు.

అక్షాపు ఆగి చూచాడు.

దగ్గరకి రమ్మని సైగ చేసాడు యోసేపు.

**(సశేషం)**


**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

# నా చిత్తానుసారుడు



(దావీదు జీవిత చరిత్ర)

- కొడవటికంటి

మాయోను అరణ్యంలో ఉన్న పర్వతం చాలా పొడుగైనది, ఎత్తైనది. ఎన్నో సెలయేళ్ళు తన సహచరులు ఏ ప్రదేశంలో ఉన్నప్పటికి ఎత్తైన స్థలంలో ఒక కావలి వానిని ప్రతి నిమిషం కనిపెట్టి చూచుటకు నియమించి యుంచేవాడు. తన దండుకు నాలుగు మైళ్ళ దూరంలో వేగుల వారు ఎల్లప్పుడు సమాచారం పంపిస్తుండే వారు. వీరందరికి పెద్దగా తన అన్న నెతనేలును నియమించాడు.

నెతనేలు మధ్యాహ్నం దావీదు దగ్గరకు వచ్చి సౌలు మాయోను అరణ్య ప్రాంతమునకు సైన్యంతో వస్తున్నట్లు కబురు చెప్పాడు.

"ఇంక ఎన్ని రోజులలో ఇక్కడికి రాగలడు" అన్నాడు దావీదు.

"పదిరోజులు పడుతుంది" అన్నాడు నెతనేలు

"అయితే వెంటనే స్త్రీలను పిల్లలను వృద్ధులను యెజెరుకు అప్పగించి కర్మెలు కొండ ప్రాంతంలో ఉన్న యెజ్రెయేలు అంటే యెజెరు గ్రామానికి పంపించండి. ఏలియాబు అన్నతో మన సహచరులందరిని యుద్ధ వాతావరణంలో ఉండమను. అబీషైని వెంటనే ఈ పర్వతం పడమర మొదట్లో ఉన్న నెకె గుహ దగ్గరకి రమ్మను" అని చెప్పి గబగబ పర్వతం దిగటం మొదలు పెట్టాడు దావీదు.

నిన్న కాపురాలతో పిల్లలతో సందడిగా ఉన్న మాయోను అడవి ప్రాంతం ఇప్పుడు చాలా కాలంగా మనుష్య సంచారము ఎరుగని చిక్కని అడవిగా మారిపోయింది.

మరునాడు ఉదయం యెజ్రెయేలు గ్రామానికి బయలుదేరారు. యెజ్రెయేలు గ్రామం కర్మెలు కొండ ప్రక్కగా ఉన్నది. ఇది యూదా కర్మెలు ఇది యూదా యెజ్రెయేలు. యూదా దేశము తన దేశము.

మాయోనులో నిన్నటి దాక ఉన్న సందడి ఇప్పుడు యెజ్రెయేలులో కనబడుతుంది. యెజెరు పెత్తనం మీద అన్ని సదుపాయాలు కలిగించారు. తన యోధులు తప్పితే మిగిలిన వృద్ధులు పిల్లలు, స్త్రీలు అందరూ క్షేమంగా ఉంటేనే తన సమచరులు తనతో హృదయపూర్వకంగా సహకరిస్తారు.

యెజెరు స్థితిమంతుడే. తాను ఈ ఊరు రావడం ఇదే మొదటిసారి. నాలుగు అరకల సేద్యం, ద్రాక్షాతోటలు, మంచి భవంతులు కలిగి ఉన్నాడు. పనివారు కూడా ఎక్కువమంది ఉన్నారు.

దావీదు యెజెరు ఇంటికి రాగానే గొప్పగా ఆహ్వానించారు. యెజెరుతో కలసి కూర్చుని తన పనివారము యొక్క యోగక్షేమములు విచారిస్తున్నాడు. అయితే ప్రతి ప్రశ్నకి ఇంటిలోనికి వెళ్ళి వచ్చి సమాధానం చెబుతున్నాడు.

"లోపల ఎవరితో సంప్రదించి వస్తున్నారు?" అన్నాడు దావీదు.

"నా పెద్ద కుమార్తె అహీనోయము" అన్నాడు.

''ఆ రోజు మనకు సమాచారం అందించిన అమ్మాయా?" అన్నాడు దావీదు.

"అంతేకాదండి ప్రస్తుతం మన వాళ్ళందరి బాధ్యత అమ్మాయే చూస్తుంది" అని "అమ్మా, అహీనోయా" అని పిలిచాడు.

అహీనోయము వచ్చి దావీదుకు వినయంగా నమస్కరించింది. ఆమె ముఖమంతా మసిమరకలు. మాసి నలిగిపోయిన వస్త్రములు వెంట్రుకలు కూడా సరిచేయబడలేదు.

"నిన్న మన వాళ్ళు ఇక్కడికి వచ్చినప్పటి నుండి అమ్మాయికి క్షణం కూడా తీరిక లేదు" అన్నాడు యెజెరు.

ఇవన్ని ఏమి వినపడటంలేదు. ఏ అలంకరణ లేకుండా ఇంత నిరాడంబరత్వములోని అమాయకపు అందం అనుకున్నాడు. అబీషై వచ్చి ప్రక్కన కూర్చున్నాడు.

"ఇంత బాధ్యతగల పనులన్ని పరాయి వాళ్ళ మీద వేయటం మంచిదా?" అన్నాడు దావీదు.

యెజెరు "ఇక్కడ పరాయి వాళ్ళెవరండీ" అన్నాడు బాధగా.

దావీదు అబీగ్షై వైపు ఆలోచనగా చూసాడు.

"ఔనండి మీరు మాకు నాయకులు కదా! ఇక్కడ మన మీద ఆధారపడియున్న స్త్రీలను పిల్లలను చూసుకోవటానికి వారికి నాయకురాలు కావాలి" అన్నాడు అబీషై.

"అంటే" అన్నాడు దావీదు.

"మీ అన్నలు, మేము అదుల్లాము వచ్చినప్పటి నుండి అహీనోయము చేస్తున్న సేవ ఇంత అంత కాదు. ఈ గడ్డు రోజులలో ఆమె లేకుంటే చాలా బాధలు పడేవాళ్ళం. కనుక ఆమె పరాయిది కాకుండా సొంతమవాలంటే మీకు భార్యగా ఉండటమే మేలు" అన్నాడు అబీషై.

యెజెరుకు నోట మాట రాలేదు. దావీదు వైపు ముఖం తిప్పకుండా తలవంచుకొని తర్వాత ఏమవుతుందోనని భయపడసాగాడు.

"ఇది మీ అన్నలు తీసుకున్న నిర్ణయం" అన్నాడు అబీషై.

దావీదు అహీనోయము వైపు చూచాడు. ఆమె ఈ సంభాషణ ఏమి వినినట్లు లేదు. కొంచెం దూరంలో నిలబడి అక్కడి స్త్రీలకు ఏదో సూచనలు చేస్తుంది.

"అమ్మాయిని అడగండి" అన్నాడు యెజెరుతో. యెజెరు మెదడు పనిచెయ్యటం లేదు.

ఇది నిజమని నమ్మాలా? అనుకుంటుంటే అబీషై వచ్చి ప్రక్కగా నిలుచుని "సౌలు మాయోను వచ్చే లోపల వివాహం జరిగిపోవాలి. ఇది దైవనిర్ణయమే" అన్నాడు. ఆ సాయంకాలానికి యెజెరు ఇల్లు పెండ్లి సందడితో నిండి పోయినవి. మరునాడు అహీనోయము దావీదు భార్య అయింది.

సౌలు సైన్యం మాయోనులో ఉత్తరంగా ప్రవేశించి ఒక విశాలమైన ఖాళీ స్థలంలో దేరా వేశారు. సౌలు అందులో విశ్రాంతి తీసుకుంటుంటే అబ్నేరు జరగవలసిన కార్యక్రమం విషయం కొనన్యాతో మాట్లాడి ఆ అరణ్యమును వేగుచూచుటకు నాలుగు దిక్కుల మనుష్యులను పంపించాడు.

మరునాడు ఉదయం సౌలు సర్వసన్నద్ధుడై పర్వతం ఉత్తర వైపు నుండి పడమర వైపునకు బయలుదేరాడు. కొండ శిఖరాన నిలుచున్న కావలివాడు దావీదునకు చేతులెత్తి ఆ సంగతి సంజ్ఞ ద్వారా తెలియచేసాడు. వెంటనే దావీదు పర్వతము తూర్పు వైపునుండి ఉత్తరం వైపు కదిలాడు. పడమరవైపు వస్తున్న సౌలు సైన్యం కదలికకు పర్వతం ఆ ప్రక్కన అంతా కదిలినట్లుగా అనిపిస్తుంది. చెట్ల మధ్యన నడుస్తున్న సైన్యంతో పాటు చెట్లు కూడా నడుస్తున్నట్లుగా అనిపిస్తుంది.

ఈ విధంగా మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు సౌలు పర్వతము ఈ తట్టునను, దావీదు అతని జనులును పర్వతము ఆ తట్టునను పోవుచుండగా దావీదు సౌలు దగ్గర నుండి తప్పించుకొని పోవలెనని త్వరపడుచుండెను. సౌలును, అతని జనులు దావీదును, అతని జనులను పట్టుకొనవలెనని త్వరపడుచున్నారు.

సౌలు సైన్యం పూర్తిగా పర్వతము పడమర ప్రక్కకు వచ్చిన తర్వాత అక్కడ ఒక సెలయేరు దగ్గర భోజనమునకు ఆగారు. తర్వాత సైన్యాన్ని రెండు భాగాలు చేసి ఒక భాగమును మరలా ఉత్తరము వైపుకు అబ్నేరు నాయకత్వంలో వెనక్కి పంపించాడు. ఇప్పుడు సౌలు జనులు దావీదును చుట్టుకుంటున్నారు.

ఒక చోట ఎత్తైన చెట్లు లేని చోట ఆగి దావీదు పైకి చూచినప్పుడు శిఖరమున కాపలావాడు ఈ సంగతి సైగ ద్వారా సూచించాడు. అప్పుడు అర్థమైంది. తాను ఇప్పుడు అపాయంలో ఉన్నాడని సౌలుతో యుద్ధం చెయ్యాలా? లేక తూర్పువైపు పారిపోవాలా తాను ఒక్కడైతే పారిపోవచ్చు. కాని తనను నమ్ముకొనిన ఈ ఆరు వందల మందిని, దేవుడు తన చేతికి అప్పచెప్పిన ఈ సహోదరులకు అన్యాయం చెయ్యాలా? ఈ స్థితిలో దేవుని చిత్తము తెలుసుకోవటానికి అబ్యాతారు ఎక్కడ వున్నాడో తెలియదు.

ఈ సంగతి వెంటనే అబీషైతో ఎలియాజరుతో సంప్రదిస్తే యుద్ధం చేద్దా మంటారు. ఇప్పుడు తాను తేల్చుకోవలసినది సౌలా? తన జనమా? దీనినే సెలహమ్మ లెకోతు అంటారు.

**(సశేషం)**



# 'వావ్... వాటే బ్యూటీ'



అందమైనది మన కంటికి కనబడగానే 'వావ్...' అనే మాట మనకు తెలియ కుండానే మన నోటి నుండి వస్తుంది. అందం మనుష్యులను నోరెళ్ళ బెట్టేలా చేస్తుంది. అందానికి చాలామంది చాలా రకాల నిర్వచనాలు చెప్తుంటారు. దేవుడు ఈ సృష్టిని చాలా అందంగా సృష్టించాడు. ప్రకృతి చాలా అందంగా ఉంటుంది. ప్రకృతిని ఆరాధించని వారు చాలా అరుదుగా ఉంటారు. ప్రకృతి అందాలను ఫోటో తీసుకొని ఫ్రేమ్ చేయించి ఇంట్లో తగిలించుకుంటారు. అందమైన ప్రదేశము కనబడగానే వెంటనే ఒక సెల్ఫీ తీసుకుంటారు. ప్రకృతి అందాలను చూడటానికి ప్రపంచమంతా తిరిగేవారు ఉంటారు. అందమైన భార్య/భర్త తన జీవిత భాగస్వామిగా రావాలని కోరుకోని వారు ఉండరు. అందానికి చాలా క్రేజ్ ఉంటుంది. అందము కూడా ఒకరకమైన మత్తులాంటిది. అందమనే మత్తుకి బానిసలయ్యే వాళ్ళు కూడా ఉంటారు. ఇలాంటి అందమైన అందాన్ని గురించి 'అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము' (సామెతలు 31:30) అని బైబిలు చెప్తే, మనుష్యులకి అది చాలా పెద్ద షాకే కదా! ఇంకెందుకు దేవుడు కళ్ళు ఇచ్చింది? గుడ్డివాళ్ళుగా ఉంటే సరిపోతుంది కదా అని నిష్ఠూరాలు ఆడొచ్చు. మన శరీరం మొత్తం ఒక ఎత్తు, కళ్ళు మాత్రమే ఒక ఎత్తు. మన శరీర అవయవాల్లో కళ్ళు చాలా ప్రధానపాత్ర పోషిస్తాయి. ఈ కళ్ళ వలనే కదా హవ్వ పాపము చేసింది. దేవుడు తినవద్దని చెప్పిన పండు హవ్వ కళ్ళకి అందంగా, రమ్యంగా కనబడబట్టే కదా కోసుకొని తినింది. అందుకే యేసుప్రభువు ధనమును గూర్చి చెప్తూ 'దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండిన యెడల నీ దేహమంతయు వెలుగుమయమై యుండును' (మత్తయి 6:22) అని ఈ మాటలు చెప్పాడు. అంటే మన కన్ను తేటగా ఉండకుండా ఉండటానికి ధనము అనే పొర అడ్డుపడుతుంది. కళ్ళు చూసే ఈ లోకములోని అందాలను సొంతం చేసుకోవడానికి మనుష్యులు ధనమును కూర్చుకుంటున్నారు. అందమైన ఇల్లు కట్టుకోవడానికి, అందమైన కార్లు, నగలు, బట్టలు, ఇంకా అందమైన ప్రతిదీ కూర్చుకోవడానికి మనుష్యులు ధనమును ఆశ్రయిస్తూ దేవునికి దూరమై పోతున్నారు. అందమైన వ్యక్తులను కోరుకొని వారికోసం సర్వం త్యాగం చేసి చివరికి ఆ అందానికే బలై పోయే మనుష్యుల జీవితాలు మనకి కనబడుతూనే ఉంటాయి. అందము మోసకరమైనది కాబట్టే దేవుడు 'అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము... మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును' (1సమూ. 16:7) అని చెప్పాడు. చాలామంది పైపై మెరుగులు, అందం చూచి ఇష్టపడి స్నేహం చేసిన తర్వాత వారి మనస్తత్వం భయంకరమైనదని తెలుసుకున్నప్పుడు వారి అందము వికృతంగా కనబడుతుంది. అందానికి విలువ ఇచ్చేవారు హృదయానికి విలువ ఇవ్వరు. హృదయానికి విలువ ఇచ్చేవారు అందము, పైమెరుగులు చూడరు. అందాన్నిబట్టి గర్వించేవారి హృదయము కఠినత్వంతో నిండియుంటుంది. వారి అందము వారిని దేవుని నుండి దూరం చేస్తుంది. దేవునియందు భయభక్తులుగలవారి అందము వారి హృదయములో ఉంటుంది. దేవున్ని నమ్మిన వారికి తప్ప ఆ అందము ఇతరులకు కనబడదు. 'వావ్... వాటే బ్యూటీ' అని వారి హృదయాన్ని చూచి మెచ్చుకోకుండా వుండలేరు. మీ హృదయము నిండియుండు దానినిబట్టి మీ కళ్ళు చూస్తాయి. మీ కళ్ళు ఏం చూస్తున్నాయి? అందమా? హృదయమా? మీ కళ్ళకి హృదయం కనబడుతుంటే మీ కళ్ళు తేటగా ఉన్నట్లే.

**ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా పత్రిక చందా పంపవలసిన ఫోన్ నంబరు**

**9 4 4 0 2 1 7 7 2 6**

# ఆయన రెక్కల క్రింద...

ప్రియమైన పాఠకులకు యేసుక్రీస్తు నామమున మీకందరికీ శుభములు "ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును" (కీర్తనలు 91:4). "మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు. ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నాను" (కీర్తనలు 91:1,2). దేవుని సురక్షితమైన రెక్కల క్రింద ఎన్నో మేలులు దాగి ఉన్నాయి. ప్రపంచంలోనే అతి సురక్షితమైన స్థలం మహోన్నతుని నీడ. ఆయన ఎంతో గొప్ప దేవుడు, పరిశుద్ధ దేవుడు అయినప్పటికీ మనము ఆయన రెక్కల నీడలోనికి రాగానే మనతో సహవాసాన్ని చాలా ఇష్టపడతాడు. యేసుక్రీస్తు ద్వారా మనకు ఆయన రెక్కల క్రింద భద్రత క్షేమము ఆదరణ సంతృప్తి దొరుకుతాయి. ఇంతగా దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. ఈ సృష్టి యావత్తు నీ కొరకు సృజించాడు. మనతో కలిసి జీవించాలని దేవుడు కోరుకున్నాడు. ఆయన రెక్కల క్రింద ఆయన ప్రేమను చూడగలవు. ఆయన నీడలో మనము ఉన్నప్పుడు శత్రువు మనలను కనుగొనలేడు. "యుగయుగములు నేను నీ గుడారములో నివసించెదను నీ రెక్కల చాటున దాగుకొందును. (కీర్తనలు 61:4). మన అపాయకరమైన పరిస్థితులలో ఆయన రెక్కల క్రింద మనము ఉన్నట్లయితే మన శత్రువు దృష్టి నుంచి తప్పించుకున్నట్లే.

మనకు దేవునియందు పరిపూర్ణమైన భద్రత ఉంది. ఆయన రెక్కల క్రింద దాగిన జీవితం, దేవునితో మన రహస్య జీవితాన్ని చూపిస్తుంది. ఆయనతో మన సమయం ఎంత గడుపుతున్నాం, ఎలా గడుపుతున్నాం? దేవునికి మాత్రమే కనపడే మన రహస్య జీవితంలో ఎక్కువగా ఉండవలసింది సెల్‌ఫోన్ కాదు. స్తుతి ఆరాధన, దేవుని వాక్యము మరియు ప్రార్థన. అప్పుడే ఆయన రెక్కల క్రింద మనకు ఆశ్రయము దొరుకును. ఎన్ని ఆపదలు ఉన్నా వాటన్నిటి గుండా ఆయన నిన్ను నమ్మకంగా నడిపిస్తాడు. ఆపదలను చూచి భయపడకు, బెదరకు. ధైర్యంగా దానియేలువలె, యోసేపువలె ముందుకే సాగిపో. "ఈ ఆపదలు తొలగి పోవు వరకు నీ రెక్కల నీడను శరణుజొచ్చి యున్నాను" (కీర్తనలు 57:1). ఆయన మనకు సంతోషం, ఆనందం దయచేస్తాడు. నిజమైన సంతోషం దేవుని వద్దనే ఉంది. లోకంలో పొందే ఆనందం తాత్కాలికమే. ఆయన సన్నిధిలో నిత్య సుఖములు కలవు. దేవుని రెక్కల కింద సమకూర్పు ఉండి మనకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని అవసరాలు ఉన్న మనుషులను ఆశ్రయించకపోవడం మంచిది. "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును. (ఫిలిప్పీ. 4:19). ఒక తల్లివలె నిన్ను ఆదరించును. ఆదరణ కర్త అని ఆయనకు పేరు (యోహాను 14:26).

కాబట్టి నా ప్రియ సహోదరీ, సహోదరులారా నేడే ఆయన రెక్కల క్రింద ఆశ్రయము పొందుటకు సిద్ధపడు. నీవు ఒంటరివి కావు. ఆయన నిన్ను ఎన్నడూ విడువడు ఎడ బాయడు మిమ్మును అనాధలనుగా విడవడు. మీ యొద్దకు వత్తును అని ఆయనే సెలవిచ్చాడు కదా. ఆయన రెక్కల క్రింద నీకు శాంతి సమాధానము దొరుకును. "శాంతి మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీకు అనుగ్రహించుచున్నాను; లోకమిచ్చు నట్టుగా నేను మీకనుగ్రహించుట లేదు" (యోహాను 14:27). కాబట్టి, ఈ లోకములో మనం జీవించేటప్పుడు, దేవుడు అను గ్రహించే శాంతిని పొందటానికి నేడే ఆయన రెక్కలకు క్రిందకు వచ్చి విశ్రాంతి పొందుము. ఆయన ప్రేమ, భద్రత, సంరక్షణను అనుభవించుము. దావీదువలె నీవు కూడా ఉత్సాహధ్వని చేయుము. "నీ రెక్కల చాటున శరణు జొచ్చి ఉత్సాహధ్వని చేసెదను" (కీర్తనలు 63 :7). దేవుడు మిమ్మును దీవించి ఆశీర్వదించి తన రెక్కల కింద కాపాడును గాక! ఆమేన్.

# మధ్యకాలము

అస్మోనాస్ ముదిమనుమడు మొదటి తరగతి పౌరుడైన యుండి యెరూషలేము చెరనుండి దాను గోత్రములోని మోదీను అను స్థలమునకు అతని ఐదుగురు కుమారులైన జాన్ (యోహాను), సీమోను (సైమన్), యూదా (జూదాస్) ఎలియాజరు మరియు యోనాతాను అనువారితో తరలి వచ్చెను. కాని అంతియోకస్ వారిని కనుగొని అపెల్లస్‌ను ఆ స్థలమునకు పంపించి ఆ నివాసులందరు విగ్రహారాధన వైపు మళ్ళువరకు మరణకరమైన బాధకల్గించినట్లు అధి కారము నిచ్చెను. ఆ అధికారి మత్తయిని విగ్రహారాధన చేయునట్లు రాజు యొక్క మన్ననలను పొందునట్లు చేయు టకు గొప్ప ధననిధిని అతనికి ప్రమాణము చేసెను. కాని ఆ యధార్ధ వర్తనుడైన బోధకుడు వాటిని పరిహాసముగా తృణీకరించెను. విగ్రహారాధన యొక్క బలిపీఠము నెదుర్కొను టకు సాహసించిన మొదటి యూదుని చంపివేసెను, అతడు తన కుమారుల యొక్కయు, అనుచరుల యొక్కయు సహ కారంతో రాజు చట్టమునకు వ్యతిరేకముగా అతనిని, అతని అనుచరులందరిని చంపివేసెను. తర్వాత తనంతట తాను అనేకమంది యూదులను ప్రోగుచేసి వారికి నాయకుడిగా వుండెను. మరియు అన్యుల విగ్రహాలు, బలిపీఠాలు పడద్రోసి తన వారందరితో కలసి కొండగృహాల లోనికి వెళ్ళెను. వారిలో చాలాభాగము అస్సిదనులతో కలసెను. వీరు చాల శూరులు. ఎక్కువ బలముతోను, ఎక్కువ కష్టములను ఎదుర్కోనుటకు, హత్యలు జరిగించుటకు, యెరూషలేము దేవాలయమును తిరిగి పొందుటకు వారి ప్రాణములు సహా ఇచ్చుటకు నిశ్చయించుకొనినవారు. వీరి వలన ఇంకా ఎక్కువ మంది కూడుట వలన మత్తయి శత్రువులను ఎదుర్కొను శక్తిని పొందెనని తలంచెను. కాని అది వారి తప్పుడు అభిప్రాయం. విశ్రాంతి దినమును ఆచరించు సమయమునందు వారి శత్రువులు వారు ఆశ్చర్యపడునట్లు వారిపైపడి ఎన్నో నష్టములు కల్గించిరి. ఎందుకంటే వారి శత్రువుల నుండి కాపాడుకొనుటకు సబ్బాతు దినమందు వారి శత్రువులతో యుద్ధము చేయరు. మత్తయి ప్రజలందరు ఏకగ్రీవముగా సబ్బాతు దినమందు శత్రువులతో యుద్ధము చేసి వారిని వారు రక్షించుకొనునట్లు ఒక చట్టము అమలు పర్చిరి. కనుక వారు బలము తెచ్చుకోని విశ్రాంతి దినమందు శత్రువులతో పోరాడవచ్చును.

ఈ ఆజ్ఞ దాఖలు తేయబడిన తార్వత పెద్దలు మరియు అనేక మంది యాజకులు మత్తయి దాగుడు స్థలములను విడిచిపెట్టి యూదా పట్టణముల చుట్టూ తిరిగి అన్యుల బలి పీఠములన్నీటిని పడద్రోసి నిజదేవుని ఆరాధనకు సున్నతి ఆచారమును యుంచిరి. మరియు మార్గములో ఎదురైె ప్రతిహాని కలిగించినవారిని, మతమును విడచిన వారిని నరికివేయుచు చివరకు 147 సంవత్సరాల వయస్సులో ఈ అవినీతి క్రియల తోనే మత్తయి మరణించెను.

అతనికి మరణము సమీపించుచుండగా అతని ఐదుగురు కుమారులు అతడు ప్రారంభించిన విధంగానే దేవుని కొరకు జీవించమని బలపరచెను. అతని కుమారుడైన యూదాను సైనికదళమునకు ముఖ్యాధ్యక్షుడుగాను (కమాండర్) సీమోను సలహాదారుని గాను నియమించెను. క్రీస్తుపూర్వం 166వ సంవత్సరంలో మోదిన్ ప్రాంతంలో అతడు ఇశ్రా యేలీయుల యొక్క గొప్ప ప్రలాపములతోను ఆర్భాటము తోను సమాధి చేయబడెను.

యూదా ముందు జరిగిన సంఘటనలలో గొప్ప యోధు నిగా గుర్తింపబడెను. అంతేకాక మక్కాబియస్ అను బిరు దుతో గుర్తింపబడెను. తన ప్రజలయొక్క భారములను తనపై వేసుకొని అతని తండ్రిచే పునరావృత్తమగుచున్న మంచిపనులను వెంబడించుచుండెను. మరియు పట్టణము లన్నింటిని మార్పు చేయుటకు కొలతలు తీసుకొనెను. తనకు వ్యతిరేకముగా వచ్చుచుండిన ప్రతిదానిని అడ్డగించు టకు బలమైన గేరాసేనులను ఆ దేశపు స్వాతంత్ర్యమును, మతమును కాపాడుటకై యుంచెను.

**(సశేషం)**

# నీ సృష్టికర్త



దేవుని సృష్టి అద్భుతమైనది అని చెప్పడానికి మానవ శరీరం ఒక నిలువెత్తు నిదర్శనం.

మానవ శరీరంలో అతిపెద్దదైన మరియు ముఖ్యమైన వ్యవస్థ జీర్ణవ్యవస్థ.

జీర్ణవ్యవస్థ యొక్క ముఖ్యమైన విధి మనం తీసుకున్న ఆహారాన్ని శరీరమునకు ఉపయోగపడు విధముగా మార్చడం. మనం తీసుకునే ఆహారం అతి సంక్లిష్టమైన రూపంలో ఉంటుంది కాబట్టి దానిని శరీరమునకి తగిన రీతిలో మార్చడానికి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ దేవునిచే నిర్మించబడింది.

ఈ వ్యవస్థలో తొమ్మిది ముఖ్య భాగాలు ఉన్నాయి. 1.నోరు 2. ఆశ్య కుహరం 3. గ్రసిని 4.ఆహారవాహిక 5.జీర్ణాశయం 6.చిన్నప్రేగు 7.పెద్ద ప్రేగు 8.పురీషనాళం9. పాయువు

ఆహారాన్ని తీసుకోవడాని నోరు ఉపయోగపడుతుంది. నోటిలోని దంతాలు ఆహారాన్ని జీర్ణం చేయడంలో 30% పనిని పూర్తి చేస్తాయి.ఈ క్రియలో అతి ముఖ్యమైన పాత్ర పోషించేది ఆస్యకుహరంలోని లాలజల గ్రంథులు. అవి ఉత్పత్తి చేసే లాలజలం లేదా సలైవా ద్వారా ఆహారం జీర్ణమవ్వడం ప్రారంభమౌతుంది.ఆహారాన్ని మనం చూడగానే మన మెదుడు నుండి పంపబడే సంకేతాలకు అణుగుణంగా నోటిలో లాలాజలం ఉత్పత్తి అవుతుంది. నోటిలో ఉన్న ఆహారం లాలాజలంతో పూర్తిగా కలసిపోవడానికి నాలుక అనే కండరం ఉపయోగపడు తుంది. లాలాజలంతో కలసిన ఆహారాన్ని బోలస్ అంటారు

లాలాజలంతో కలసిన ఆహారం గ్రసని తద్వారా ఎపిగ్లోటస్ అనే కవాటం ద్వారా ఆహార వాహికకు చేరుతుంది. గ్రసని వలననే మనం పడుకొని తిన్న ఆహారం కూడా జీర్ణాశయానికి చేరుతుంది తప్ప తిరిగి వెనుకకు రాని విధంగా నిర్మించబడిన ఆకారం. అయితే అతిగా ఆహారం తీసుకున్నప్పుడు , లేదా జీర్ణాశయానికి ఇబ్బంది కలిగించే ఆహారం తీసుకున్నప్పుడు మాత్రమే ఆహారం జీర్ణాశయ కదలికలకు కొంత వేగంతో నోటి ద్వారా బయటకు వచ్చేస్తుంది.

ఆహార వాహిక, శ్వాస వాహిక ఒక నాళనుండి మొదలై రెండు వేర్వేరు భాగాలకు చేరే నాళాలు. కాబట్టి ఎపిగ్లోటస్ అనే కవాటం శ్వాసనాళాన్ని మూసి ఉంచడం ద్వారా మనం తీసుకున్న ఆహారం శ్వాసనాళంలోకి వెళ్ళక ఆహారం వాహికలోకి మాత్రమే వెళ్తుంది. పొరపాటున ఏదైనా ఆహార భాగం శ్వాసనాళంలోకి వెళ్తే శరీరం వెంటనే దానిని వెనుకకు బలవంతంగా నెట్టివేస్తుంది. దాని ఫలితమే దగ్గు వస్తుంది.

ఆహారవాహిక నుండి ఆహారం జీర్ణాశయానికి చేరుతుంది. జీర్ణాశయంలో హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. జీర్ణాశయంలో ఉండే యాసిడ్ అత్యంత శక్తివం మైనది. ఈ హైడ్రోక్లోరిక్ యాసిడ్ మనం చర్మం పై పడితే చర్మం కాలిపోయే ప్రమాదం ఉంది. అయితే మ్యూకస్ అనే పొర ఉండటం వలన జీర్ణాశయం హైడ్రోక్లోరిక్ యాసిడ్ ప్రభావం నుండి రక్షింపబడుతుంది. ఈ యాసిడ్ ఆహారం లోని చెడ్డ బాక్టీరియాను చంపడానికి ఉపయోగపడుతుంది.

జీర్ణాశయంలోని చిన్న చిన్న కణాలుగా మారిన ఆహారం కాలేయ, క్లోమం నుండి విడుదలయ్యే రసాలతో కలసి పూర్తి గా శరీరానికి ఉపయోగపడే విటమిన్స్‌గా, మినరల్స్‌గా మారుతుంది. పోషకాలుగా మారిన ఆహారం కాక మిగిలిన ఆహారం చిన్న ప్రేగులోకి పంపబడుతుంది.

చిన్న ప్రేగులలో కొంత ఆహారం జీర్ణం చేయబడుతుంది. అక్కడనుండి మిగిలిన ఆహారం పెద్దప్రేగులోకి నెట్టబడు తుంది. పెద్ద ప్రేగులో ఆహారం పూర్తిగా జీర్ణమవుతుంది. మిగిలిన పదార్థం మలంగా విసర్జించబడుతుంది. ఈ ప్రేగులలో వంద ట్రిలియన్ మంచి బాక్టీరియా ఉంటుంది. అంటే 100,00,00,00,00,000 బాక్టీరియా

కణాలనమాట. అందులోను ఈ కణాల సంఖ్య వాటి ఆకారం అన్ని కూడ ప్రతి ఒక్క మనిషికి ప్రత్యేకంగా ఉంటుంది. ఒక్కొక్క మనిషికి ఒక్కో రకమైన బాక్టీరియ ఉండటం వలననే ఒక్కోక్కరికి ఒక్కో పదార్థాలపై ఇష్టంలేదా అయిష్టత అనేవి ఉండటానికి కారణం.

నోటి ద్వారా తీసుకోబడిన ఆహారంలోని పోషకాలుగా మారి రక్తంలోకి కలిసిపోయేంత వరకు జరిగే పూర్తి ప్రక్రియను జీర్ణక్రియ అంటారు. ఈ పూర్తి ప్రక్రియ జరగడానికి దాదాపుగా 24 నుండి 36 గంటల సమయం పడుతుంది. అదీ కూడ సాధ్యమైనంత సామాన్యమైన ఆహారమైతేనే.

పూర్తి జీర్ణవ్యవస్థ అంటే నోటి నుండి పాయువు వరకు మొత్తం తొమ్మిది భాగాల కలయిక. ఈ వ్యవస్థ పొడవు మొత్తం తొమ్మిది మీటర్లు. అంటే అక్షరాల 30 అడుగుల పొడవు. ఆరడుగుల మనిషి శరీరంలో 30 అడుగుల జీర్ణ వ్యవస్థ ఉండటం మానవ శరీర నిర్మాణంలో దేవుని ఆసక్తికి ఒక ఉదాహరణ.

చిన్న ప్రేగు అని మనం చెప్తున్నప్పటికి దాని పొడవు దాదాపు 20 అడుగులు. అంటే జీర్ణవ్యవస్థలో మూడు వంతుల భాగం ఈ చిన్న ప్రేగే.

సాధారణంగా ఒక వ్యక్తి తన జీవిత కాలంలో దాదాపు 35000 కేజీల ఆహారాన్ని తీసుకుంటాడు. నిజానికి జీర్ణాశయం కేవలం 1 నుండి 1.5 లీటర్లు మాత్రమే. అయితే జీర్ణాశయమునకు ఉన్న సాగే గుణము వలన మనం తీసుకునే ఆహారమునకు తగినట్లు అది తన పరిమాణన్ని పెంచుకుంటుంది.

రోజుకి సుమారు 1.5 లీటర్ల లాలాజలం ఉత్పత్తి అవుతుంది. ఈ లాలజలం సహజ యాంటసెప్టిక్‌గా పనిచేస్తుంది. అందుకే జంతువులు తమ గాయాలను నాలుకతో నాకుతూ గాయాలు మానేలా చేసుకుంటాయి.

మన ఆహారపు అలవాట్లు జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగించేవిగా ఉన్నందువలన కలిగే అనేక పర్యవసానాల ఫలితమే అనారోగ్యం.

మనకు తెలియకుండానే మన శరీరంలో ఏర్పాటు చేయబడిన ఇంతటి మహత్తరమైన జీర్ణవ్యవస్థను మంచి ఆహారపుఅలవాట్లు కలిగియుండుట ద్వారా కాపాడుకుంటూ ఆ దేవుని నిర్మాణశైలికి తలవొగ్గి కృతజ్ఞత గలవారమై ఉండాల్సినవారమే తప్ప దేనిని బట్టి కూడ అతిశయించ వీలులేదు.

## చందాదారుల వివరములు

రెవ.డా॥ వి. విజయకుమార్, బొబ్బిలి - 5000/-
మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా 5000/-
శ్రీమతి వై. సంధ్యారాణి, ఒంగోలు - 2000/-
అపొ. ఎబినేజర్‌గారు (హైదరాబాద్)-1500 (నెలకు)
డా॥ సిహెచ్‌కె. సుష్మ ప్రశాంత్, నెల్లూరు - 1500/-
జయ, గుంటూరు (6-3-24)- 1500/-
గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) -1000
జి.మాణిక్యమ్మ అనంతపురం (25-3-24) 1000/-
కె. రజిని, నరసరావుపేట - 1000/-
వి. కస్తూరి, భీమవరం 500/-
శాంతాగ్రేస్, మచిలీపట్నం 500/-
పి.వి.రెడ్డి, ఒంగోలు - 500/-
బి. నెహెమ్యా, చిన్నగంజాం - 500/-
నైటింగేల్, నెల్లూరు - 500/-
మారనాత బైబిల్ సెమినరీ, విజయవాడ - 500/-
డి. శ్యామ్‌సిన్హా, బాపట్ల - 500/-
వి. రత్నమ్మ, హైదరాబాద్ 350/-
జి. కళావతి, ఒంగోలు 350/-
కె. కల్పన, గోవా - 350/-
జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి - 350/-
సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట (18-3-24) 350/-
కె. రాజేష్, రాజమండ్రి - 350/-
యస్. గోపి, పార్వతిపురం - 350/-
పి. దేవదానం, గుంటూరు - 300/-
పి. యేసుబాబు లోకేష్, చింతలపూడి - 200/-
ఆర్. ఇన్నయ్య, గుంతకల్ - 200/-
టి. క్రిస్టియానమ్మ, నందికొట్కూరు - 350/-
జి. జార్జిథామస్, దుగ్గిరాల - 500/-
టి.యం. భగవాన్‌దాస్, కదిరి (7-3-24) - 350/-
కె. విజయకుమార్, ఒంగోలు (1-3-24) 350/-

సాక్ష్యము

# నా రక్షకుడు

నా పేరు శివరామ్. నేను శ్రీలంకకు చెందిన హైందవ సాంప్రదాయంలో పుట్టి 33 సుదీర్ఘ సం॥లు శ్రీలంకలోనే గడిపాను. 1995 సం॥లో అమెరికాలో ప్రవేశించాను. నేను బౌద్ధమతాన్ని 70% ఆచరిస్తూ, రోజూ హిందూ పూజా పురస్కారాలు జరుపుకొంటూ, దేవాలయాల దర్శనాలు, ప్రత్యేక పూజలు, వ్రతాలు, పూజారాధనలు, మంచి క్రియలు చేస్తే పుణ్యం వస్తుందనే సిద్ధాంతాలు. దైవ ప్రీతి, భీతి ఉండేవి. బాల్యములో క్యాథలిక్ స్కూలులో విద్యాభ్యాసం చేయడం వల్ల 12 సంవత్సరాల వ్యవధిలో పాపములను ఒప్పుకొనుట క్రిస్మస్ వేడుకలు, సరదాలు, ఆ సంస్కృతికి సంబంధించిన ఆచారాల్లో సరదాపడేవాడిని.

1995 సం॥లో దైవ సేవకుల గుంపుతో అట్లాంటా, అమెరికాలో నాకు పరిచయం కలిగింది. దేవుడొక్కడే పరలోకానికి మార్గమని వివరించారు. ఆరు నెలల సుదీర్ఘ వ్యథ అన్వేషణ తపన కలిగి ఉంటిని. సత్య దేవుడ్ని తెలిసికోవాలని మానసిక ఆత్మీయ యుద్ధం నన్ను నడిపించింది. నాకు పరిచయమైన ఆరుమంది సన్నిహితులు నాకు సహకరించారు. నా ప్రభువును నా రక్షకునిగా క్రీస్తును నా హృదయంలోనికి ఆహ్వానించిన వెంటనే నా గుండెల్లో మంట ఆగింది. ప్రశాంతత ఆవరించింది, ఎల్లలులేని ఆనందం పొంగింది. నా క్రైస్తవ విశ్వాసుల సహాయ సహకారాలతో బాప్తిస్మం తీసుకున్నాను. బైబిలు చదవడం ఆరంభించి పాత క్రొత్త నిబంధలను ముగించాను.

"సమృద్ధి జీవపు ఆత్మీయ శక్తి" అనే పేరున గొప్ప ఉజ్జీవ సభలకు హాజరయ్యాను. జీవితం ఉత్తేజంగా ఉల్లాసంగా సాగింది. దేవుడిచ్చిన శాంతిలో, ఆశాభావాలలో దర్శనాలు కలలు, సుస్పష్టమైన నిజక్రైస్తవుని లక్షణాలన్నీ నాలో పెంపొందాయి. అంకిత భావంతో క్రీస్తును వెంబడించడం ఆరాధించడం, ప్రేమించే మంచి కుటుంబంలో డాక్టరును వివాహమాడాను. నేనొక ప్రముఖ ఇంజనీరును. నాకు కుటుంబ వ్యవస్థపై గొప్ప నమ్మకాలున్నాయి. ప్రతి ఫలం కోరక, అవధులులేని ప్రేమతో యితరులను ప్రేమతో మన్నించడం నేర్చుకున్నాను. గొప్ప గొప్ప ఉన్నత ఆశయాలు అలవరచుకున్నాను. యిదంతా యేసుక్రీస్తును నమ్మడం వల్ల కలిగిందని దేవున్ని ఎల్లప్పుడు స్తుతించి ఆరాధిస్తాను.

నేను కోరుకున్నట్లుగానే నేనన్నీ పొందాను. వ్యర్థభావాలతో, ఉరుములు మెరుపులతో, గాలిలో కాదుగానీ, వినుట వల్ల విశ్వాసం కలుగును. పరిశుద్ధాత్మ శక్తితో నాకు జ్ఞానోదయం కల్గి మనస్సు వికసించి ప్రశాంతంగా పాపక్షమాపణ, ప్రార్థనానుభవంలోనే రక్షణానుభవాన్ని పొందుకున్నాను. విశ్వాసం ద్వారా రక్షణ పొందాను.

*"విశ్వాసము లేకుండా దేవునికి యిష్టుడైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు. ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను"* హెబ్రీ 11:6,

యిలా నమ్మాలి అంటే పరిశుద్ధాత్మ సహాయం తప్పక అవసరము.

*"దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను"* యోహాను 4:24

ఉద్రేకతతో స్వంత మనోభావాలతోకాక స్పష్టమైన దైవిక పరిశుద్ధాత్మ నడిపింపుతో స్నేహితునిగా యేసు క్రీస్తు ద్వారా దేవునితో అతిసన్నిహిత సంబంధ బాంధవ్యాలు పెంచుకోవాలి అనే సత్యాన్ని అవగాహన చేసికున్నాను. అది ఆత్మ ద్వారానే జరుగుతుంది. స్వంత ప్రయత్నం విఫలమే. నాలో మూడు ప్రశ్నలు నిరంతరం వేదిస్తూ ఉండేవి.

1. నన్నెవరు నిర్మించారు?
2. ఈ భూలోకంలో నా ఉనికికి కారణమేమి? ఉద్దేశమేమి?
3. నిత్యత్వంలో నా స్థానమేమి?

రెండు వ్యతిరేక శక్తుల పోరాటం ఉందని గ్రహించాను ఆత్మీయ పోరాటం కేవలము దేవునికి దుష్టశక్తిగల సైతానుతో మాత్రమే. దేవుని చట్ట పరిమాణాల రిత్యా నేనెప్పటికీ అపవిత్రుడనే.

*"ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు*

*జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములో నుండు వెర్రివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైన వారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు లోకములో నీచులైన వారిని, తృణీకరింపబడిన వారిని, ఎన్నికలేనివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తునందున్నారు"* 1 కొరింథి 1:27-30.

దేవుడెంత పరిశుద్ధుడో, జ్ఞానవంతుడో పూర్తిగా గ్రహించాను. రక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, క్రీస్తు త్యాగపూరిత సిలువ మరణ ఆవశ్యకతను పూర్తిగా అర్థం చేసికోగలిగాను.

నేటికి 9 సంవత్సరాల నుండి క్రీస్తును వెంబడిస్తున్నాను. నన్ను ఈ సత్యం స్వతంత్రుడినిగా చేసింది. క్రీస్తు మాత్రమే పరలోకానికి మార్గం, దేవునితో సహవాసానికి మార్గం.

*"మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును"* యోహాను 8:31, నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలి అనే భావం, క్రీస్తు అవయవాలుగా ఒకరినొకరు ఘన పరుచుట ఎట్లననగా ఆత్మ ఫలాల ద్వారానే.

*"ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము"* గలతీ 5:22,

శ్రమలు బాధలు హింసలు ఎదురైనను యేసు క్రీస్తు అన్ని అనుభావాల చేదును మధురముగా మార్చగలడు. శాంతినిస్తాడు. అశాభావంతో వాక్శక్తితో వాస్తవంలో కూడా భవిష్యత్తు గూర్చి ధైర్యంగా మాట్లాడగలము. పదవ వంతు దేవునిదనే చట్టము ఆచరించాలి. ఋణస్తులముగాక సమృద్ధి గలవారమగుదుమనె నిరీక్షణ అవినీతిని నిర్మూలిస్తుంది. దేవుని వాస్తవ సత్యవాక్కుల కోసం నిలవాలి.

యివన్నీ ఆచరించగల్గితే తప్పక పరిపూర్ణమైన శాంతి ఆనందం కుటుంబాలలో వెల్లివిరుస్తుంది. భార్యాబిడ్డలతో సుఖజీవనం దేవుడిచ్చారు. ప్రతి విధమైన తొందరపాటులను కోపాలను అణుచుకొనే కృప క్రీస్తులోనే పొందాను. నా భార్య ఒక డాక్టరు. ఆమె నా విశ్వాసాన్ని ఇటీవల నమ్మింది. నాకు యిద్దరు అమ్మాయిలు. ప్రభువు దానమని స్తుతిస్తాము. చిన్నపాప గర్భంలో ఉన్నప్పుడు గుండెలో రంధ్రముందని స్కానింగులో కనుగొన్నారు. ఆరోగ్యకరమైన పాపను నేను నమ్మిన క్రీస్తు నాకిస్తారు అనే ఆశావాదంతో నేను, నా భార్య ప్రార్థించినప్పుడు అద్భుతం జరిగింది. సంపూర్ణ ఆరోగ్యంతో రెండవ పాప జన్మించి ఒక్క సంవత్సరం అయింది. దేవునికి స్తోత్రం.

మా శ్రీలంక బంధువులలో మేము మాత్రమే క్రైస్తవవులం అందరూ నిజదేవుని నమ్మేలా మా బంధు మిత్రుల కొరకు మీరు ప్రార్థించ మనవి.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

# 5. ధన్యతలు - లేమిలో కలిమి

**"ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు పరలోకరాజ్యము వారిది" మత్త. 5:3 "Blessed are the poor in spirit for theirs is the kingdom of heaven"_ KJV. "బీదలైన మీరు ధన్యులు, దేవుని రాజ్యము మీది" లూకా 6:20. బీదలు ధన్యులని ఎవరో తెలిసీ తెలియక పేదరికాన్ననుభవించే ప్రతి ఒక్కరూ తమదే పరలోకరాజ్యమని కాస్త జరుగుబాటున్న వారు ఈ లోకంలో సౌఖ్యం, పరలోకంలో నరకం అనుభవిస్తారని (ధనవంతుడు లాజరులవలె) అనుకొంటుంటారు. పరలోకరాజ్యమెవరిదో క్రొత్త కోణాల్లో ఆలోచించి చూద్దాం.**

## కొండమీది ప్రసంగం

(మత్తయి 5:1, లూకా 6:17)

'కొండమీద ప్రసంగం' ఏ మత విచక్షణ లేకుండా ప్రపంచవ్యాప్తంగా సభ్యసమాజం మానవ జీవనశైలికి దిక్సూచిగా ఒప్పుకుంటుంది. అయితే, యేసు దీనినొక నైతికశాస్త్ర టిప్పణిగా బోధించలేదు. ఇందలి ప్రతి అంశం తాను ఇహపరలోకాల్లో స్థాపింపదలచిన దేవుని రాజ్యం, లేక పరలోకరాజ్యానికి సంబంధించిన ఆత్మీయ నడవడిని సూచించే బోధ. ఈ ప్రసంగమంతా యేసు ఒకేరోజు, ఒకేస్థలంలో ఒక్క ఉదుటున చేసిన ప్రసంగం కాదని, మూడు అధ్యాయాల్లో (5,6,7,) మత్తయి నిరవధికంగా వ్రాసిన సంగతులు యేసు అప్పుడప్పుడు చేసిన బోధల సంపుటి అని అనుకొనటానికి ఆధారాలున్నాయి. లూకా సువార్తలో ఒకేచోట కాకుండా సువార్త అంతటిలో ఈ విషయాలు చిలకరింపబడి ఉండటం ఈ అభిప్రాయాన్ని బలపరుస్తుంది. మత్తయి, యేసును రాజుగా మనకు పరిచయం చేస్తున్నాడు. రాజుకు ఒకరాజ్యం, ఆ రాజ్యావిష్కరణ కొక ప్రణాళిక ఉంటాయి. యేసు రాజ్యం పరలోక రాజ్యం. ఆ రాజ్యాంగ ప్రణాళికయే కొండమీది ప్రసంగం. లూకా కథనంలో యేసు తానేర్పరచుకున్న పన్నెండుమంది శిష్యులతో దిగివచ్చి మైదానంలో వారితో సహా ఉన్న గొప్ప సమూహానికి ఈ ప్రసంగం చేసినట్లుంది. అందుకే ఈ ప్రసంగాన్ని 'క్రీస్తు సిద్ధాంత సంగ్రహ'మని, 'క్రీస్తుసామ్రాజ్య హక్కుల పత్రమ'ని, శిష్యులను పరిచర్యకు పంపకముందు వారేమేమి తెలుకో వాల్సింది తెలిపే 'అభిషేక ప్రసంగమ'ని పరిపరి విధాలుగా బిరుదు లిస్తుంటారు.

## ధన్యతలు

(మత్తయి 5:3-12 లూకా 6:20-24)

కొండమీది ప్రసంగం క్రీస్తురాజ్య చట్టాంగం అయితే, అందలి తొలిమాటలయిన ధన్యతలు ఆ చట్టాంగానికి అవతారికగా ఎంచవచ్చు. అనగా, చట్టాంగ రూపురేఖలన్నింటికి మూలాధార విషయాల సంక్షిప్త సంచయం అవి.

ధన్యతలను తెలుగులోగాని, ఇంగ్లీషులోగాని వ్రాసిన తీరు ఆదిమ గ్రీకు, హెబ్రీ వాక్య నిర్మాణానికి భిన్నంగా ఉందని గ్రహించాలి. KJV (ఆథరైజ్డ్ వెర్షన్)లో (Blessed are...) అనేమాటలతో దాదాపు 9 వాక్యాలు ప్రారంభమౌతున్నాయి. are అనే క్రియతో, సంపూర్ణ వాక్యాలుగా వ్రాయబడ్డాయి. అయితే, ఈ వెర్షన్లో ఎక్కడైనా ఏటవాలు (italics) అక్షరాలు ఉంటే, ఆ మాటలకు సమమైన మాటలు ఆదిమ భాషా గ్రంథాల్లోలేవని అంటే 'are' అనే క్రియాపదం గ్రీకులోగాని, హెబ్రీలోగాని లేదని.. యేసు మాటలాడింది సామాన్య ప్రజలు వాడే హెబ్రీ బాష, దాన్నే అరామీ బాష అంటారు. ఆ బాషా సాంప్రదాయంలో, మచ్చుకు, 'ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు (అయివున్నారు)' అని క్రియాపదంలో పూర్తి అయ్యే వాక్యరూపంలో ఉండదు. అంటే, ధన్యతలు, భావార్థకాలు (Statements) కాదు. అవి ఆశ్చర్యార్థకాలు (Exclamations)! వాని రూపం: ఆత్మవిషయం దీనులగుట ఎంత ధన్యత! ఇలాంటి ప్రయోగాలు కీర్త. 1:1లో 'దుష్టుల ఆలోచన చొప్పున నడువకుండుట' ఎంత ధన్యత! చూడగలం.

ఇలా అర్థం చేసుకొనటంలో ఒక మంచి ఉంది. ఈ రూపంలో కేవలం అని భక్తి ప్రమేయంతో ఆశాభావాలైన

నిరీక్షణలు కాదు. లేక, మసక తెరల్లో ఛాయా చిత్రాల్లాగా మెదలాడే ప్రవచనాలు మాత్రమే కాదు. ఈ ధన్యతలు ఒక సత్ క్రైస్తవునికి ఏదో భవిషత్కాలంలో సంభవించే సూచికలు మాత్రమే కాదు. అవి యిప్పుడే, యిక్కడే అనుభోగ్యాలైన విజయాలు. అలాంటి వానిని సాధించగలిగి నందుకు సాధించిన వారికి చెప్పే శుభాకాంక్షలు (Congratulations).

ఒక విధంగా చూస్తే, ఈ ధన్యతల సంప్రాప్తి దేవుని నిరంతర సన్నిధిలో ఆయన సంపూర్ణ సహవాస సాంగత్యంలో అనుభవానంద సంగతులు. అయినా, ఇవి ఈ లోకంలో ఉన్నప్పుడే పొందగలిగే వర్తమాన అనుభవాలు కూడా. ఓహో! క్రైస్తవునిగా ఉండటం ఎంత ధన్యత! క్రీస్తును ప్రభువుగా, రక్షకునిగా తెలుసుకొనటం ఎంత ధన్యత! కనుక, ఈ ఆశ్చర్యార్థక రూపంలో ధన్యతలను చెప్పటం క్రైస్తవ జీవనశైలిలో టుంగుటుయ్యాల లూగించే ఆత్మీయ మజా కలుగుతుంది (blessedness).

ధన్యత అనేది తెలుగు బైబులులోనిదే కాని, beatitude అనేది ఇంగ్లీషు బైబుల్లోని పదంకాదు. అందులో కనుపించేది 'blessed' అనేమాట.

అలా అయితే ఈ ధన్యత అనేమాట మూలంలో ఏ అర్థం యిస్తుందో? ఈ మాట 'మాకరియోస్' (makarios) అనే గ్రీకు పదం నుండి వచ్చింది. అది దేవతల సంధర్భంలో ప్రస్థావించే మాట. కనుక, మానవ సంధర్భంలో ఎలా గ్రహించాలి? దానికొక ఆనవాలుంది. 'మాకరియోస్' అనే మాట కుప్ర (Cypres) ద్వీపాన్ని వర్ణించటానికి ఉపయోగించబడింది. ఈ ద్వీపం ఒక ఆనందమయ ద్వీపం. అందుకు కారణం అది సుందరమైనది. సిరిసంపదలకు నెలవయింది. అతి సారవంతమైన కారణంగాను, అనేక సహజ వనరులకు నిలయమైనది కనుకను అందు నివసించే వారు సంపూర్ణ సంతోష జీవితాన్ననుభవించటానికి దాని తీరాలు విడిచి వెళ్లాల్సిన అవసరం లేదు. శీతోష్ణ స్థితి, పుష్ప, ఫలవృక్షాలతో సస్యశ్యామలమైనది. ఖనిజ సంపత్తి కావాల్సినంతగా ఉంది. కనుక, ధన్యత (మాకరియోస్) అనే మాటకు నిశ్చలమైన, నిర్మలమైన, స్వయంసమృద్ధియైన, అంటే జీవితంలోని ఒడుదుడుకులతో సంబంధం లేకుండ ఎడతెగని నిత్యానంద స్థితిని సూచించే మాటగా గ్రహించాలి! ఇది ఇంగ్లీషులో 'happy' అనేమాటకు సమానంకాదు. happy అనేమాట 'hap' (అంటే 'happening') మీద ఆధారపడినదని. అదృష్టం, దురదృష్టం ఏదైనా సంభవమే కనుక happy అనేది అదృష్ట దురదృష్ట సంభవాల మీద ఆధారపడి ఉంటుంది. 'ధన్యత' ఒక స్థిరస్థితిని సూచిస్తుంది.

## బీదలు – దీనులు

మొదటి ధన్యతను పరిశీలిస్తే లూకా 6:20లో 'బీదలు' అనిన్నీ, మత్త. 5:3లో 'దీనుల'ని వాడబడ్డా మాటల్ని వేర్వేరు గ్రీకు పదాలు సూచిస్తాయి. Penes (పెనెస్) అంటే పేద వాడు. కాయకష్టంతో పొట్టపోసుకొనేవాడు సంపాదించేది పొట్టకూటికేగాని మిగులుండని వారు. అట్లని బొత్తుగా దిక్కుమాలిన వాడని కాదు.

ఈ ధన్యతలో ఉపయోగించిన మాట 'స్టోచోస్' (pstoches) అని. ఈ మాటకర్థం, నిష్టదరిద్రునికి ఉన్న దంటూ ఏమి లేదు, ఉండదు. అట్టడుగుకు క్రుంగి కూరుకు పోయిన దీనుడు. ఈ మాట ప్రయోగం వల్ల ఈ ధన్యత బహు ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఇలాంటి దిక్కూ మొక్కూలేని అంబేదకుడు ధన్యుడనటం ఎలా సాధ్యం? ఇది సాధారణ పేదరికం లేక లేమి కాదు.

## లేమిలో కలిమి

ఇది లేమిలో కలిమి. హెబ్రీబాషలో 'బీదవాడు' అంటే, అంచెలవారిగా కేవలం ఏవిధమైన పలుకుబడి, చేయూత, వత్తాసు, గౌరవప్రతిష్టలు లేని కటిక దారిద్ర్యంలో ఉండే బీదవాడు : అలాంటివి లేని కారణంగా అణగద్రొక్కబడి, పీడించబడి: చివరకు ఐహిక వనరులు రవ్వంతైనా లేని కారణంగా, తన భారం యావత్తు దేవుని మీద వేసేవాడనే అర్థరూపాతరం చెందిన మాట. ప్రయాసపడి భారము మోయు....' అనే కోవకు చెందిన వారని. కనుక, హెబ్రీ బాషలో 'అని', లేక 'ఎబియోన్' అనే మాటలు భారమంతా దేవుని మీద మోసే నిస్సహాయ దీనుణ్ణి సూచిస్తుంది. బీదవాడంటే అచ్చంగా డబ్బులేని వాడని కాదుగాని దేవుని మీద ఆధారపడ్డ దీనుడని – 'ఈ దీనుడు మొఱ్ఱపెట్టగా యెహోవా ఆలకించెను, అతని శ్రమలన్నిటిలోనుండి అతని రక్షించెను' అని కీర్తనీడు కీర్త. 34:6లో గానం చేశాడు!

అలానే, కీర్త. 35:10; 68:10; 72:4; 107:41; 132:15 లన్నింటిలో బీదవాడంటే తన భారమంతటిని యెహోవా మీద సంపూర్ణంగా మోపే నిస్స హాయ దీనుడని. అట్టివాడే ధన్యుడు కేవలం సోమరితనం, దురలవాట్లతో దేవునికి దూరమై, తప్పిపోయిన కుమారునిలా, నిష్టదరిద్రానికి, నికృష్ణ జీవితానికి దిగజారిన 'బీదవాడు' కాదు. పశ్చాత్తాపముతో తిరిగి దేవుని అండ కోరినప్పటి స్థితిని ధన్యతగా గ్రహించ వచ్చు! అందుకే, ఆత్మ విషయమై దీనులైన (poor in spirit) అనే మాటలు వాడబడ్డాయి.

అంటే, అసలు వస్తురూప (material) పేదరికం ఏ కోణాన్నుండి చూచినా అభిలాషనీయం కాదు. ధన్యత కానేకానేరదు. సన్యసించి పేదరికం స్వీకరించటం కూడా నిజ క్రైస్తవ జీవనశైలికి ఆమడదూరం. మురికివాడల్లో కూడు, గుడ్డ, గూడులేకుండా, పందుల పొట్టు తినే అధఃమానవ (Sub-hu-man) స్థితికి దిగజార్చే పేదరికం ధన్యత అని చెప్పటం లేదు. ఆ మాటకొస్తే అలాంటి పేదరికం నుండి తోటి మానవుల్ని సాటి సోదర ప్రేమతో (నిన్నువలె నీ పొరుగు వానిని (ప్రేమించు) ఉత్పతనం చేయమని క్రీస్తు సువార్త పిలుపునిస్తుంది. ఆ పిలుపు వస్తురూప సహాయానికి కాదు. అన్నింటికన్న ఆత్మీయ మారుమనస్సును సాధించే పిలుపు, కమ్యూనిష్టు, సోషలిస్టుల పిలుపు వస్తురూప పేదరిక నిర్మూలనకు. క్రొత్తకోణాల్లో, క్రీస్తు యిచ్చేది ఆత్మీయ పేదరిక నిర్మూలనకు!

## పరలోకరాజ్య ప్రాప్తి

అట్టివారిది పరలోకరాజ్యం. ప్రభువు నేర్పిన ప్రార్థనలో 'నీ రాజ్యం వచ్చుగాక! నీ చిత్తం పరలోకమందేలాగో అలాగే భూమియందు నెరవేరును గాక!' అని పలవరిస్తాము కదా! దేవుని రాజ్యమంటే దేవుని చిత్తం నెరవేరే రాజ్యం. ఆయన చిత్తమంటే ఆయన ఆజ్ఞలు, రక్షణమార్గం శిరోధారం చేసు కొనటమని, అప్పుడే, ఆయన మన భారాన్ని ఆయన మీద మోపుకొనేది. ఆ స్థితిలోనే మనం ధన్యులనుయ్యేది. అదే లేమిలో మన కలిమి. (విలియం బార్క్లే విశ్లేషణ ఆధారంగా)

**వచ్చే మాసం:**
**విరిగిన హృదయం - దొరికే ఆదరణ**


## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | ఆసెనతు | రూ. 150 |
| 3. | అపొస్తలుడు | రూ. 250 |
| 4. | నా చిత్తానుసారుడు | రూ. 110 |
| 5. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 6. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 7. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 8. | తోటలో పనివాడు | రూ. 20 |
| 9. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 10. | నా కుటుంబము | రూ. 25 |
| 11. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 12. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 13. | నా స్నేహితుడు | రూ. 50 |
| 14. | అంత్యదినములలోని యధార్థ ప్రవక్త | రూ. 50 |
| 15. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 16. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 17. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 18. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 19. | సువార్తలలోని యేసుకథ | రూ. 75 |
| 20. | యేసుకథ రెండవ భాగం | రూ. 75 |
| 21. | యేసుకథ మూడవ భాగం | రూ. 75 |
| 22. | జీవనమంతయు | రూ. 40 |
| 23. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | రూ. 65 |
| 24. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | రూ. 65 |
| 25. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 26. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 27. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 28. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 29. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 30. | హదస్సా | రూ. 70 |
| 31. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |

పుస్తకములు కావలసినవారు :
రెవ. డా॥ కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర
కృపాదానంగారివీధి, క్లౌపేట, 6వ లైను
ఒంగోలు-523001
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9440217726

# కృపాదానం

గుంటూరు జిల్లా లూథరన్ మిషన్‌లో 19వ శతాబ్ధిలో మిషన్ ఫీల్డులోను గవర్నమెంటు వారితోను మంచి పలుకు బడి కలిగియున్న రెవ. సామ్యేలుగారి పెద్ద కుమారుడు రాజరత్నంగారు, గుర్రం మీద ప్రయాణం చేస్తూ ప్రజలకు చేరువలో ఉండేవాడు. ఆయన ఏకైక సోదరి కృపాదానంగారి భార్య హన్నమ్మగారు రేపల్లెలో టీచర్ ట్రెయినింగ్ అయింది. హన్నమ్మగారికి ముగ్గురు తమ్ముళ్ళు ఉన్నారు. పెద్ద వాళ్ళిద్దరు టీచర్లు. మూడవవాడు లూథర్ శాస్త్రి పోలీసు కానిస్టేబుల్.

కృపాదానంగారు 1946లో మిలటరీ నుండి రిటైరై వచ్చిన తర్వాత చాలా ఊర్లు చాలా గ్రామాలలో రకరకాలుగా ఉద్యోగాలు చేస్తూ గంపెడు పిల్లలతో తిరగటం హన్నమ్మ తోబుట్టువులకు ఏ మాత్రం ఇష్టం ఉండేది కాదు. వీరికి సహాయం చేయగల వారికి ఒక రూపాయి జేబులో నుండి తీయాలంటే ఇటు సూర్యుడు అటు పుట్టాలి. డబ్బు అంటే అంత మమకారం. ఎప్పుడు కృపాదానముగారిని ఆడిపోసు కుంటూ లేకపోతే ఎగతాళి చేస్తూ ఉండేవారు. కృపాదానం గారి అన్న ఆశీర్వాదంగారు, ఒంగోలులోనే కాపురం ఉండే కృపాదానంను చాలా చిన్న చూపు చూసేవారు. సర్వ సాధారణంగా డబ్బు లేని కుటుంబములను డబ్బు ఉన్నవారు చూసినట్లుగానే కృపాదానం కుటుంబాన్ని ఎంచేవారు.

అనేక సంవత్సరాలు దేవుని సేవకై సమర్పించుకొని కుటుంబమున కు వచ్చే డబ్బులో కొంత కేటాయించి ఇద్దరు సువార్తికులకు కృపాదానంగారు కానుక ఇచ్చేవారు. ఆ విషయం కూడా ఒంగోలులో క్రైస్తవులు మధ్య గొప్ప చర్చ నీయాంశమైనది. బాప్టిస్టు మిషన్ తప్ప వేరొక సంఘము లేని రోజుల్లో కృపాదానం స్వతంత్రించి చర్చి బోర్డు పెట్టడం సహించరాని నేరం అన్నది ఆనాటి పట్టణ క్రైస్తవ సమాజం.

1965లో మొదటిసారి అమెరికా వెళ్ళిన కృపాదానం గారికి నిదానంగా ధనము పెరగటం ప్రారంభించింది. 1970 వచ్చేసరికి 3 కార్లు ఒక మోటారు సైకిలు మూడు అనాథ శరణాలయాలు వెలిశాయి. బైబిలు లోని బేతనియ మార్తవలె అనేకమైన పనులు పెట్టుకొని జీవనమునకు మూలమైన యేసు పాదాలకు దూరం అవటం మొదలైంది. తండ్రి వెంబడి కుమారులు, ఇంట్లో అందరు దేవునికి దూరము అయ్యారు.

తండ్రి అదుపులో లేని, వయస్సు వచ్చిన కుమారులు సాతాను కబంధ హస్తాలలో చిక్కుకొని పోయారు. కృపా దానంగారి నైతికస్థితి షెకెములోని యాకోబువలె ఉండినది. కుమారులను అదుపు చేసే స్థితి చేయి దాటి పోయింది. విశ్వాసి ఆత్మీయ స్థితిలో ఎదగటంలో ఎంత కష్టమో పడి పోవటం అంత తేలిక! విశ్వాస జీవితంలో ప్రభువుతో సహవాసం, సంపాదించుకొనిన నెమ్మది, ఆనందం, ఐశ్వర్యం తరిగిపోయింది.

1976వ సంవత్సరం వచ్చేటప్పటికి అనాధ శరణా లయంలో మూడు కార్లు, అన్ని స్వప్నంలోని భాగంగా కనిపించాయా? అనిపించింది. 1982 జనవరి 22న హన్నమ్మగారు ప్రభువు సన్నిధికి చేరారు. అప్పటినుండి కృపాదానంగారి జీవితం డ్రైవరు లేని వాహనంవలె సాగింది. చివరికి నిలచిపోయింది. 1979లో పసికర్ల వ్యాధి వచ్చిన నాటినుండి కృపాదానంగారి ఆత్మీయస్థితి చిగురించటం ప్రారంభమయి, 1982 జనవరి 22న హన్నమ్మగారి ఎడ బాటుతో ప్రభువులో నడక తప్పటడుగులతో ప్రారంభమైంది. ఆ సమయములో సంఘము కొరకు భవిష్యత్తులో పనికి వస్తాయని కొన్న పొలాలు, ఇళ్ళు ఏవి పనికిరావని తెలుసు కొని యేసులో సహవాసము లేకుండా, ఎన్ని ప్రార్ధనలు చేసినా మీటింగులు పెట్టినా జీవములేని శరీరముతో సమానము అని గ్రహించాడు.

అమెరికా డబ్బు అది అన్యాయమైన సిరి. "అన్యాయపు సిరి వలన మీరు స్నేహితులను సంపాదించుకొనుడి" అని ప్రభువు లూకా 16:9లో చెప్పాడు, చందా డబ్బులయినా

సరే సిరి అనేది అన్యాయమైనదే. అది మనల్ని వదిలి పోతుంది.

రెవరెండు కృపాదానంగారి జీవితం ఒక సాహస యాత్ర. 13 మంది సంతానం. చుట్టాలు, స్నేహితులు లేని జీవితం. ఎవరితోనైనా సహవాసం చేసినట్లుగా నేను చూడ లేదు. ఎవ్వరైనా కొంతకాలమే ఆయనతో ఉండేవారు. కారణం ఆయన ఏర్పాట్లు, ప్రణాళికలు, భవిష్యత్తు కార్యక్రమాలు అన్నీ సాధారణ మానవునికి అర్థం కావు. దేవున్ని దేవునిగానే ఆరాధించాడు, విశ్వసించాడు. యెహోవాకు అసాధ్యమైనది ఏదైనా ఉన్నదా? అని తనకు తానే ప్రశ్నించుకునేవాడు.

కడుపున పుట్టిన పిల్లల కడుపు కొడుతున్నారు అని చుట్టుప్రక్కల వాళ్ళు కృపాదానం గురించి తప్పుగా అనే వాళ్ళు. ఆయన తన భార్యతో కలిసి రెండు రోజులు అన్నం లేకుండినా సోలెడు బియ్యం తెచ్చి పిల్లలకు గంజి ఇచ్చేవాడని ఎవరికి తెలుసు?

చక్కని ఉద్యోగం వదలి ఈ రకం సేవ ఎందుకు చెయ్యాలి? పిచ్చిపనులు కాకపోతే! గాలిలో దీపం పెట్టి, దేవుడా అంటే ఉంటుందా? అని ఎవరైనా అంటే నేను దీపంను గాలిలో పెట్టలేదు. ఆయన చేతిలో పెట్టాను అనేవాడు.

కృపాదానంగారు తన జీవితంలో మొదట ఎంత విశ్వాసాన్ని కలిగి ఉన్నాడో ఆయన మరణమునకు ముందు 1985-86 సంవత్సరాలలో అటువంటి పూర్ణ విశ్వాసం తోను, మంచి హృదయముతోను జీవించి బిడ్డలందరు దగ్గర ఉండగా ప్రభువును చేరాడు.

ఆయన మరణము తర్వాత ఆయన సంతానము ప్రభువులో ఏకమై సేవను గొప్పగా సాగించారు.

“యథార్థవర్తనుడగు నీతిమంతుని పిల్లలు వాని తదనంతరము ధన్యులగుదురు” సామెతలు 20:7.

ఇప్పుడు కృపాదానంగారికి 150 మంది మనుమలు మనుమరాండ్రు మునిమనుమలు, 12 మంది సంతానంను చూసినవారు పై వచనము యథార్థమని నమ్ముతారు. 1970 నుండి 1987 వరకు కృపాదానము గారిని ఎరిగిన వారిని అడిగితే వారు కృపాదానం గురించి ఎంతో గౌరవంగా చెబుతారు అని రూఢిగా చెప్పగలను.

ఆయన జ్యేష్ఠ కుమారునిగా నేను అన్ని విషయాలలో హెచ్చింపబడియున్నాను. నావలె దేవుని వలన హెచ్చింప బడినవారు ఎవరు లేరని నేను నమ్ముతాను. దానికంతటికి కారణం ఆయన పెద్ద కుమారునిగా నన్ను నడిపించిన తీరు అయి ఉన్నది. (సశేషం)



జననం: 17-08-1940
మరణం: 03-07-2023

## ప్రథమ జ్ఞాపకార్థ కూడిక

క్రైస్తవ నవలా రచయిత, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక వ్యవస్థాపకులు

**కీ॥శే॥ కొడవటికంటి సామ్యేల్ రాజేంద్రగారి**

**ప్రథమ జ్ఞాపకార్థ కూడిక తేది 03-07-2024 బుధవారం ఉదయం 10-00 గంటలకు ఒంగోలు, క్లౌపేట, 6వ లైనులోని ప్రభువు సంఘమునందు జరుగును. కావున హన్నాకృప పాఠకులు, ఆప్తులు, మిత్రులు, అభిమానులు తప్పక పాల్గొనవలసినదిగా ఆహ్వానించుచున్నాము.**

ఇట్లు
**కుటుంబ సభ్యులు**

స్త్రీల విభాగం

# ఎలీసబెతు

క్రొత్త నిబంధనలో మరియ తరువాత కనబడే స్త్రీలలో ఎలీసబెతు ఒకరు. ఎలీసబెతు జీవితం ద్వారా దేవుడు మనకు నేర్పించే పాఠమేంటో తెలుసుకొందాం.

ఎలీసబెతు అహరోను కుమార్తెలలో ఒకరు అని వ్రాయబడింది. అంటే ఆమె లేవి గోత్రికురాలు. యాజకుల వంశీయురాలు కాబట్టి ఆమె బాల్యము నుండే దేవుని ధర్మశాస్త్రం గురించి, దేవుని పరిశుద్ధత గురించి విని ఉండవచ్చు. కాబట్టి దేవునియందు భయభక్తులు గలది అనవచ్చు. యాజకుడైన జెకర్యాతో వివాహం జరింగింది. వివాహం తరువాత కూడా ఆమె నిత్యము దేవునికి సేవ చేయు యాజక నేపథ్యం ఉన్న గృహములోకే ప్రవేశించింది. అంటే ఊహ తెలిసిన నాటినుండి దేవుని గురించి, ధర్మ శాస్త్రం గురించి, ఆయన న్యాయవిధుల గురించి వినని ఆలోచించని రోజు ఒక్కటి కూడ ఉండి ఉండదు. ఆమె కుటుంబ నేపథ్యము ఆమెను దేవుని గురించి ఆలోచించేలా, తెలుసుకునేలా చేసింది అనవచ్చు. దేవునితో ఉన్న ఈ వ్యక్తి గత సంబంధమే ఆమె ప్రత్యేకింపబడడానికి కారణమైంది.

''(జెకర్యా, ఎలీసబెతు) వీరిద్దరు ప్రభువుయొక్క సకలమైన ఆజ్ఞల చొప్పునను న్యాయవిధుల చొప్పునను నిరపరాధులుగా నడుచుకొనుచు  దేవుని దృష్టికి నీతిమంతులైయుండిరి" లూకా 1:6

బైబిల్ గ్రంథములో నీతిమంతురాలు అని చెప్పబడిన అతి తక్కువ మంది స్త్రీలలో ఎలీసబెతు ఒకతె. ఈమె నీతిమంతురాలగుటకు కారణం దేవుని ఆజ్ఞలు, న్యాయ విధుల ప్రకారం నడుచుకొనడం అంటే జీవించడం. అంటే ఎలీసబెతు తన అనుదిన జీవితాన్ని దేవుని ఆజ్ఞలకు, న్యాయ విధులకు అనుగుణంగా మార్చుకుంది. అనుదిన జీవితంలో దేవుని ఆజ్ఞలను పాటించడం, తద్వార దేవున్ని సంతోషపెట్టడంతో పాటు న్యాయవిధుల చొప్పున ప్రవర్తించినది అని వ్రాయబడింది అంటే దేవుని దృష్టికి న్యాయమైనదేదో అది చేయడం. ఒక వేళ అది మనుష్యులకు తోటి సమాజానికి వ్యతిరేకంగా ఉండి ఉండవచ్చు లేదా వారి దృష్టిలో తప్పుగా అనిపించి ఉండవచ్చు అయినప్పటికి వివేచన కలిగి దేవుని దృష్టికి యోగ్యమైనది న్యాయమైనది చేయుటయే దేవుని న్యాయవిధుల ప్రకారం నడుచుకొనుట. ఎలీసబెతు అటువంటి ప్రవర్తన కలిగి నిరపరాధురాలిగాను నీతిమంతురాలుగాను గుర్తించబడింది.

''ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారుగాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు" రోమా 2:13

ఎలీసబెతు ధర్మశాస్త్రమును ఎరుగుటయే కాక దాని ప్రకారం అనునిత్యం ప్రవర్తించింది కాబట్టే దేవుని దృష్టికి నీతిమంతురాలైంది. క్రైస్తవ స్త్రీలమైన మనము దేవుని మాటల చొప్పున ప్రవర్తిస్తున్నామా? కొన్ని సంవత్సరాలుగా దేవున్ని ఎరిగి, రక్షణానుభవము కలిగినవారమైన మనము కేవలం వాక్యమును వినువారముగా ఉన్నామా? లేక వాక్యప్రకారం ప్రవర్తించువారముగా ఉన్నామా? అని ప్రతి ఒక్కరు వ్యక్తిగతముగా ఆలోచించాలి. కుటుంబంలో స్త్రీ జీవితం  మిగిలిన కుటుంబ సభ్యులకు ఆచరణయోగ్యముగా ఉండాలి. అది కేవలం వాక్యానుసారమైన ప్రవర్తన కలిగి ఉండటం ద్వారానే సాధ్యం. ''మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునైయుండుడి" యాకోబు 1:22

దేవుని ఆజ్ఞల  చొప్పున ప్రవర్తించి, దేవుని దృష్టికి నీతుమంతురాలైన  ఎలీసబెతు గొడ్రాలు. ఎంత ఆశ్చర్యమో కదా!. ''ఎలీసబెతు గొడ్రాలైనందున వారికి పిల్లలు లేకపోయిరి" లూకా 1:7 దేవుని దృష్టిలో ఉన్న ఆమెకు దేవుడు గర్భఫలమును ఇవ్వలేదు. అది కూడ పెళ్ళైన ఒకటి రెండు లేదా పది సంవత్సరాల వరకు కాదు ముదిమి వచ్చు వరకు. ''వారు (జెకర్యా,ఎలీసబెతు) బహుకాలము గడచిన

వృద్ధులైరి" లూకా1:7. అంటే ఆమె ముసలితనము వచ్చు వరకు పిల్లలు లేనిదై ఉన్నది. ముసలితనము అంటే వివాహం అయినది మొదలుకొని దాదాపు అరవై డెభ్బై సంవత్సరముల వరకు అనవచ్చు. ఎందుకంటే ఈ కాలంలో అయితే అరవై సంవత్సరములు పైబడిన వారిని ముసలి వారు అంటారు. 2000 సంవత్సరముల క్రితం అంటే కనీసం ఎనభై, తొంభై సంవత్సరముల వారు లేదా అంత కంటే ఎక్కువ వయస్సు గలవారిని వృద్ధులుగా పరిగణిస్తారు. అంటే ఎలీసబెతు ఎంతో ఖచ్చితమైన, న్యాయమైన దేవుని దృష్టికి యోగ్యమైన జీవితాన్ని జీవిస్తూ అరవై సంవత్సరములు గొడ్రాలు అనే నిందను అనుభవించింది. వివాహమైన ప్రతి స్త్రీ తల్లి కావాలి అనుకుంటుంది. అటువంటిది ముసలి తనం వచ్చేంతవరకు పిల్లలు కలగలేదు అంటే ఆమె మనసులో ఎంత కుమిలి పోయిందో, కన్నీటి ప్రార్థనలో ఎన్ని నిద్రలేని రాత్రులు గడిపిందో. ఎంతగా విలపించిందో. తోటి స్త్రీలలో తనకు తాను తక్కువగా, ఎన్నికలేనిదిగా అనిపించి ఆత్మనూన్యత భావానికి గురై ఉండవచ్చు. ఎందుకంటే ధర్మశాస్త్రము బాగుగ తెలిసిన ఎలీసబెతుకు ''గర్భఫలము ఆయన (యెహోవా) ఇచ్చు బహుమానమే" కీర్తన 127:3 అని తెలుసు. అందరికి బహుమానమిచ్చే దేవుడు తనకెందుకు ఇవ్వలేదు? అని ఎన్నో సార్లు ప్రశ్నించుకొని ఉండవచ్చు అయితే దేవుని న్యాయవిధులు ఎరిగిన ఎలీసబెతు దేవుడు తప్పక న్యాయం చేస్తాడు అని తన్నుతాను ఓదార్చుకొని ఉండవచ్చు. అయితే తన కుటింబికులు, తన బంధువులు సమాజంలో తోటివారి ద్వారా ఎన్నో అవమానా లు సూటిపోటిమాటలు ఎదుర్కొని ఉండవచ్చు. ఆమె భక్తి జీవితాన్ని కూడా పలురకాలుగా నిందించి ఉండవచ్చు. ఎంతో కృంగిపోయినను, కన్నీరు కార్చినను, బాధపడినను, నిరాశకు గురైనను దేవుని నిందించక ఆయన మీద అచంచలమైన విశ్వాసము కలిగి, తన భక్తిజీవితాన్ని కొనసా గించిన ఆదర్శవంతురాలు ఎలీసబెతు. ఇంచుమించు జీవిత కాలమంతా ఎలీసబెతు నిందను అనుభవించింది. ఆమె జీవితంలో నిందలు, అవమానాలు ఉన్నప్పటికి ఆమె తన ప్రవర్తన ద్వారా దేవుని సంతోషపెట్టింది. తత్ఫలితంగా దేవుని అనుగ్రహం పొందుకుంది. ముసలితనమందు గర్భము ధరించింది. "మనుష్యులలో నాకుండిన అవమానమును తీసివేయుటకు నన్ను కటాక్షించిన దినములలో ప్రభువు ఈలాగు (గర్భము ధరించుట) చేసెను"లూకా 1:24.25

క్రైస్తవ స్త్రీలమైన మన జీవితాలలో ఎన్నో అవమానాలు ఇబ్బందులు ఉండవచ్చు వాటన్నిటికంటే దేవుని వాక్య ప్రకారం ప్రవర్తించుటకు ప్రాముఖ్యతను ఇస్తున్నామా? లేక అన్యజనులవలె మనకున్న ఇరుకులు ఇబ్బందులనుబట్టి చింతిస్తూ, దేవున్ని ఆశ్రయించక, ఇంకా చెప్పాలి అంటే దేవున్ని నమ్మక ఆయనను బాధపెట్టేవారముగా ఉన్నామా? అని ఎవరికి వారుగా ఆలోచించుకొని వారి వారి ప్రవర్తనను ఆలోచనా విధానాన్ని సరిచేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఎలీసబెతు మనవంటి సాధారణమైన స్త్రీ. మనకున్న టువంటి స్థితిగతులు ఇబ్బందులు ఇరుకులు ఆమెకు ఉన్నాయి, ఇంకా చెప్పాలి అంటే మనకంటే కఠినతరమైన సామాజిక పరిస్థితులలో ఆమె జీవించి దేవునిదృష్టిలో నీతిమంతురాలైంది. బైబిల్లో స్థానం సంపాదించింది. కొన్ని కోట్లమందికి ఆదర్శవంతురాలైంది. ఆమెకు ఉన్న ప్రత్యేకత ఆమె దేవుడు, దేవునిపై ఆమెకున్న అచంచలమైన విశ్వాసం. ఎలీసబెతుకు ఉన్న దేవుడు మనకు ఉన్నాడు. మరి నీ జీవితం కనీసం ఒకరిద్దరికైనా ఆదర్శప్రాయంగా ఉన్నాదా? ఆలోచించండి.

దేవుడు నమ్మదగినవాడు అని బైబిల్ ఆధారాలతో నొక్కి వక్కాణించుచున్నది. కాబట్టి మనం ఎటువంటి శ్రమల ద్వారా వెళ్ళవలసి వచ్చినప్పటికి ఆయనయందు నిరీక్షణ గలవారమై, వాక్యప్రకారం జీవిస్తూ, ఆయన అనుగ్రహం పొందువరకు ఓపికతో కనిపెట్టుచూ ఆయన దృష్టిలో నీతిమంతులుగా ఉండుటకు ప్రయాసపడుదాం. "ఆయన (యెహోవా) కనుదృష్టి న్యాయముగా చూచును" కీర్తన 17:2

**చిన్నపిల్లల పేజి**

# ఆజ్ఞలు

దగ్గరిలో ఉన్న చిన్న అడవికి సమీపంలో నిర్వహించ బడుతున్న సమ్మర్ క్యాంప్‌కు రాజు రవిలను తీసుకెళ్ళిన తల్లిదండ్రులు దూరంగా వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని త్వరగా టెంట్‌లోకి రావాలని, ఇలా బోలెడన్ని నియమ నిబంధనల పెట్టడం రాజు రవిలకు నచ్చలేదు.

అసలు సమ్మర్ క్యాంప్‌కి వచ్చిందే ఎంజాయ్ చేయ డానికైతే అది చేయవద్దు, ఇది చేయవద్దు అని ఒకటే రూల్స్ చెప్తారేంట్రా అన్నాడు రవి. అంటే అన్నారులేరా అయినా రూల్స్ ఉన్నవి బ్రేక్ చేయడానికే అన్నాడు రాజు. అవునా అలా అయితే మనం ఈ రోజు నైట్ బయటకు వెళ్దామా అడిగాడు రవి. ఓ.కే కాని ఎక్కడకి వెళ్దాం? అడిగాడు రాజు. క్యాంప్ వాళ్ళు ఇక్కడ ఏవో కేవ్స్ ఉన్నాయి అని చెప్పారు కదా అక్కడికి వెళ్దాం అన్నాడు రవి.

రాజు రవిలు తల్లిదండ్రులకు చెప్పకుండా దగ్గర్లో ఉన్న గుహల వద్దకు వెళ్ళారు. క్యాంప్‌కి వచ్చిన చాలా మంది అక్కడ ఉన్నారు. పైగా అవి కృత్రిమంగా పెట్టబడిన గుహలు కావడంతో రాజు రవిలు సులభంగా గుహలోకి వెళ్ళారు. గుహలో ఒక చిన్న డిస్కో విత్ మ్యూజిక్ ఉంది. రవికి ఆ సంగీతం ఆ లైట్స్ నచ్చాయి. కాసేపు అక్కడ సమయాన్ని గడిపి ముందుకు సాగారు.

ఇంకొంచెం మదందుకు వెళ్ళగా చిన్న సెలయేరు దానికి కాస్త దూరంలో ఫౌంటైన్ విత్ లైట్ ఎఫెక్ట్ పెట్టడంతో చూడడానికి ఆ ప్రదేశం చాలా బాగుంది. అవన్ని చూసిన రాజు రవిలు తమ తల్లిదండ్రులకు చెప్పకుండా వచ్చినందుకు చాలా సంతోషించారు.

అయితే గుహలో ఒక చోట ముందుకు వెళ్ళవద్దని సూచించే ఒక బోర్డ్ కనబడింది. ఎక్కడికి వచ్చినా ఈ రూల్స్ మాత్రం తప్పవురా అనుకున్నారు ఇద్దరు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని. ఇంకొంచెం ముందుగా వెళ్ళిన రాజు రవిలకు ఒక గుట్ట వద్ద దీనిని ఎక్కవద్దు అనే మరొక సైన్ బోర్డ్ కనబడింది. ఈసారి రాజు రవిలు ఏ మాత్రం ఆలో చించకుండా ఆ గుట్టను ఎక్కారు. అక్కడ ఒక చిన్న ద్వారం ఉన్నది దానిలోనికి వెళ్ళగా అక్కడ పెద్ద పెద్ద పైప్ లైన్స్, చిన్న చిన్న ట్రాక్ వెహికల్స్ వంటివి ఉన్నాయి చాలా మంది అక్కడ పనిచేస్తున్నట్లు అర్థమైంది రాజు రవిలకు. ఇంతలోనే చిన్న సైరన్ మ్రోగగానే వర్కర్స్ అందరూ వెళ్ళిపోతున్నారు. అదే అదనుగా రాజు రవిలు లోపలికి వెళ్ళి అక్కడున్న రకరకాల పరికారాలను చూస్తూ రూల్స్ బ్రేక్ చేశాము కాబట్టే ఇవన్ని చూడగలిగాము అని తాము చేసిన పనిని సమర్థించుకుంటు ముందుకు వెళ్ళారు.

కొంత దూరం వెళ్ళాక తిరిగి వెళ్దామని వెనుదిరిగారు. ఎంత నడిచినా వారు ప్రవేశించిన మార్గం వారికి కానరాలేదు. ఎంత ప్రయత్నించినా వారు బయటపడలేక పోయారు. ఇద్దరికి భయం వేసింది. అనవసరంగా ఆ గుట్ట ఎక్కాం. ఇప్పుడు ఇలా ఇరుక్కుపోయాం అని తాము చేసిన పనికి చింతించడం మొదలుపెట్టారు. అప్రయత్నం గానే రాజు సహాయం చేయమని ప్రార్థించసాగాడు. ఇంతలో మళ్ళీ సైరన్ మ్రోగింది. అక్కడి పనివారు, పిల్లలను గమనించి, పిల్లలు కనపడలేదని కంగారుగా వెతుకుతున్న తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.

రాజు రవిలు ఆ గుహలో నుండి బయటపడినందుకు సంతోషించినప్పటికి చేసిన పనికి తమ తల్లిదండ్రుల ముందు తలెత్తుకోలేకపోయారు. అసలు చెప్పకుండా ఎందుకు వెళ్ళారు అని అడిగాడు తండ్రి రాజు రవిలను. చాలాసేపు మౌనం వహించిన తరువాత రాజు ప్రతి చిన్న దానికి రూల్స్‌తో మాకు విసుగొచ్చింది నాన్న. అందుకే రూల్స్ బ్రేక్ చేద్దామని అన్నాడు తలవంచుకొని.

నాన్న చిన్నగా నవ్వి ఆజ్ఞలు అనేవి మన మంచి కొరకు పెట్టబడినవి. మనకు మంచి చెడు అనే వాటిని తెలియ జేయడం కొరకు ఏర్పరచబడినవే ఈ రూల్స్. బైబిల్లో దేవుడు

కూడా ఎన్నో ఆజ్ఞలు ఇచ్చాడు. అవన్నీ మన మంచి కొరకే. ఆ ఆజ్ఞలను పాటిస్తే మనం ఏ ఆపదలలో పడకుండా ఈ లోకంలో ఆనందంగా సంతోషంగా ఉంటాం. అలా కాదని రూల్స్ బ్రేక్ చేశామనుకో మీలాగే ఆపదలో పడతాం. ఆపదను మనం ముందుగా ఊహించలేము అందుకే మనం జాగ్రత్తగా ఉండాలి. అందుకే మనకీ ఈ రూల్స్. అర్థ మైందా? అన్నాడు తండ్రి. అర్థమైంది అన్నట్లు తలలూపి సారీ డాడీ అన్నారు ఇద్దరూ. మరెన్నడు ఇటువంటి పనులు చేయకూడదు అని వారివద్ద ప్రామిస్ తీసుకొని వారికెంతో ఇష్టమైన స్వీట్స్ అందించింది తల్లి.

*"నీవు నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన విధించిన వాటిని అనుసరించి ఆయన కట్టడలను విధులను ఆజ్ఞలను ఎల్లప్పుడు గైకొనవలెను" ద్వితీ. 11:1.*

**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**
**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**
**6వ లైను, క్లాపేట, ఒంగోలు-523001**
**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

### సాక్ష్యాలకు ఆహ్వానము

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.


## సండేస్కూల్ మెటీరియల్

| | |
|---|---|
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-3 | రూ. 45/- |
| సండేస్కూల్ యాక్టివిటి బుక్-4 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-1 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-2 | రూ. 35/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-3 | రూ. 50/- |
| సండేస్కూల్ కలరింగ్ బుక్-4 | రూ. 50/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-1 | రూ. 35/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-2 | రూ. 45/- |
| సండేస్కూల్ బైబిల్ స్టోరీస్ బుక్-3 | రూ. 50/- |
| మార్గము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 25/- |
| ఆత్మఫలము-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 25/- |
| బైబిల్‌బాలలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 25/- |
| ధన్యతలు-వి.బి.యస్. మెటీరియల్ | రూ. 25/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (ఒ.టి.) | రూ. 20/- |
| బిగినర్స్ యాక్టివిటి బుక్ (యన్.టి.) | రూ. 20/- |
| సండేస్కూల్ సాంగ్స్ బుక్ | రూ. 40/- |
| సండేస్కూల్ డైరి | రూ. 50/- |
| సండేస్కూల్ స్టోరీస్ బుక్-1 | రూ. 25/- |
| సండేస్కూల్ స్టోరీస్ బుక్-2 | రూ. 40/- |
| సండేస్కూల్ టీచర్స్ గైడ్ | రూ. 40/- |
| సండేస్కూల్ స్కిట్స్ | రూ. 40/- |
| సండేస్కూల్ మెమోరి వర్సెస్ బుక్ | రూ. 10/- |
| సండేస్కూల్ స్టిక్కర్స్ (32 ప్యాక్) | రూ. 160/- |
| బైబిల్ ఇండెక్స్ గేమ్ | రూ. 200/- |
| బైబిల్ ఫ్యామిలి నేమ్స్ గేమ్ | రూ. 200/- |
| బైబిల్ నేమ్స్ గేమ్ | రూ. 300/- |
| బైబిల్ వర్సెస్ స్టార్ గేమ్ | రూ. 250/- |
| బైబిల్ నేమ్స్ ప్రిడిక్షన్ గేమ్ | రూ. 120/- |
| బైబిల్ క్విజ్ గేమ్ | రూ. 300/- |
| యానిమల్స్ అండ్ బర్డ్స్ ఇన్ బైబిల్ గేమ్ | రూ. 300/- |
| హెవెన్ అండ్ హెల్ మెమోరి వర్సెస్ గేమ్ | రూ. 450/- |

**బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ**
ఫోన్ : 9440217726



# బైబిల్ క్విజ్-06



## సంఖ్యాకాండము 9 - 33

1. ఇశ్రాయేలీయులు ఏమి ఆచరించాలని యెహోవా సెలవిచ్చెను? (సంఖ్యాకాండము 9)
2. రెవూయేలు కుమారుని పేరేమి? (10)
3. కిబ్రోతుహత్తావా అనగా అర్థమేమి? (11)
4. మోషే ఏ దేశపు స్త్రీని పెండ్లి చేసుకున్నప్పుడు మిర్యాము అతనికి విరోధముగా మాట్లాడెను?(12)
5. మోషే నూను కుమారుడైన హోషేయకు ఏమని పేరు పెట్టెను? (13)
6. ఇశ్రాయేలీయులు ఎన్ని సం॥లు దోషశిక్షను భరిస్తారని యెహోవా చెప్పెను ? (14)
7. “మీ దేవుడనైన యెహోవాను నేనే” రిఫెరెన్స్ ఏమిటి?(15)
8. కోరహు పాపము వలన యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి ఎంతమందిని కాల్చివేసెను?(16)
9. యెహోవా సన్నిధిలో ఉంచబడిన 12 కఱ్ఱలలో ఎవరి కఱ్ఱను చిగుర్చెను? (17)
10. ఒక తులము ఎన్ని చిన్నములు? (18)
11. ప్రత్యక్ష గుడారము ఎదుట రక్తము ఎన్ని సార్లు ప్రోక్షించవలెను? (19)
12. మోషే కాదేషులో నుండి ఏ రాజునొద్దకు దూతలను పంపెను?(20)
13. బాషాను రాజు పేరేమి? (21)
14. బాలాకు బలి అర్పించిన స్థలం ఏది?(22)
15. “దేవుడు అబద్ధమాడటాకు ఆయన మానవుడు కాదు” రిఫరెన్స్ ఏమిటి? (23)
16. “నక్షత్రము యాకోబులో ఉదయించును” రిఫరెన్స్ ఏమిటి? (24)
17. ఇశ్రాయేలీయులు ఎక్కడ దిగినప్పుడు మోయాబు రాంఢ్రతో వ్యభిచారము చేసెను? (25)
18. ఐగుప్తులో లేవీకి పుట్టిన కుమార్తె పేరేమి? (26)
19. యెహోవా మోషేను ఏ కొండ ఎక్కి ఇశ్రాయేలుకు ఇవ్వబోయే దేశమును చూడమని చెప్పెను? (27)
20. ఎన్ని దినములు పొంగని భక్ష్యములు తినవలెను?(28)
21. ఏ దినము వ్రతదినము? (29)
22. ఎవరు తమ మీద పెట్టుకొనిన ప్రతి మ్రొక్కుబడి నిలుచును? (30)
23. మిద్యాను ఐదుగురు రాజులెవరు? (31)
24. ఏ గోత్రముల వారికి అతి విస్తారమైన మందలు ఉండెను? (32)
25. అహరోను ఏ కొండపై చనిపోయెను? (33)

**బైబిల్ క్విజ్-05 జవాబులు పంపినవారు :**

1. ఆనీమేరి, హైదరాబాద్, 2. క్రిస్టియానమ్మ-నందికొట్కూరు, 3. స్వప్నిక-మార్కాపురం, 4. రాజ్‌కుమార్-హైదరాబాద్, 5. యం. రాధ-విజయవాడ, 6. రాణి -పొదిలి, 7. టి. ఎస్తేరు-నిడదవోలు, 8. నిరీక్షణ- నెల్లూరు, 9. కుమారి-తెనాలి, 10. కమలమ్మ- రాజమండ్రి, 11. వెంకట్-నంద్యాల, 12. ప్రకాష్-అనంతపురం.

## బైబిల్ క్విజ్ - 05 జవాబులు

1. ఒంటె, పొట్టి కుందేలు, కుందేలు (లేవీయ. 11:4-6) 2. ఏడాది గొఱ్ఱెపిల్ల (12:6) 3. 8సార్లు (13:4, 5,21, 26, 31,33,50,54) 4. 7దినములు (14:8) 5. మంటి (15:12) 6. అరణ్యములో (16:10) 7. రక్తము (17:13, 14) 8. 18:21 9. మరునాటి వరకు (19:13) 10. 4సార్లు (20:11,13,16,27) 11. యాజకులు (21:5) 12. అయిదవవంతు (22:14) 13. 7దినములు (23:34) 14. పన్నెండు (24:5) 15. భూమిని (25:23) 16. పది వేలమందిని (26:8) 17. సీనాయి కొండమీద (27:34) 18. సీనాయి అరణ్యములో (సంఖ్యా. 1:19) 19. నయస్సోను (2:3) 20. ఎలియాసాపు (3:24) 21. ఈతామారు (4:33) 22. పాళెము వెలుపలికి (5:2) 23. సన్నిధిని (6:25) 24. అబీదాను (7:60) 25. 50 సం॥లు (8:25)